## నామినేషన్లు వేసిన...
# ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు
**రాజమండ్రిలో పురందేశ్వరి.. కుప్పంలో భువనేశ్వరి**

02

హిందూపురంలో నటుడు బాలకృష్ణ నామినేషన్లు

బాలయ్య ఆస్తి విలువ 81.63 కోట్లుగా ఎన్నికల అఫిడవిట్




# కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్: శనివారం, 20 ఏప్రిల్ 2024
సంపుటి: 14, సంచిక: 15, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఇరాన్‌పై ఇజ్రాయిల్ ప్రతీకార దాడులు
**తాము భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదు**

ఇజ్రాయెల్‌ను హెచ్చరించిన ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ



ఇజ్రాయిల్/టెహ్రాన్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్): ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇరాన్ –మిగతా 2వ పేజీలో

# పిట్టల దొరకు... కేసీఆర్ తాతయ్య
**ప్రజలను బానిసలు చేసిన గజ్వేల్ దొరలు, గద్వాల దొరసాని**



**నేను హై టెన్షన్ వైరుని.. మా ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతావు: రేవంత్**

కెసిఆర్ పాలనకు కాలం చెల్లింది

కారును తూకం పెట్టి అమ్ముడేనని సెటైర్లు

కేంద్రం నుంచి 30 వేల కోట్లు రాబడుతాం

పాలమూరు రంగారెడ్డిని పూర్తి చేస్తాము

పాలమూరు నుంచి కెసిఆర్ గెలిచినా చేసిందేమీ లేదు

ప్రాజెక్టులు కట్టకుండా ఎండబెట్టిన ఘనుడు కెసిఆర్

వంశీచంద్ నామినేషన్ ర్యాలీలో సిఎం రేవంత్ విమర్శలు



**మహబూబ్ నగర్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** కేసీఆర్‌కు కాలం చెల్లిందని కారు షెడ్డుకు పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి. ఈ సాయంత్రానికి నీ దొడ్లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉంటారో లెక్క పెట్టుకో అని కేసీఆర్‌కి రేవంత్ సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకోమాడి మసైపోతావు అంటూ హెచ్చరించారు. పార్లమెంటులో నోరు లేకపోయినా పాలమూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు గెలిపించారని చెప్పారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్న పాలమూరులో –మిగతా 2వ పేజీలో

## దేశవ్యాప్తంగా...తొలిదశ
# పోలింగ్ పూర్తి
**భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం**

తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు

రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ

మధ్యప్రదేశ్‌లో ఓటు వేసిన కమల్‌నాథ్



*న్యూఢిల్లీ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):* దేశంలో తొలివిడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ శుక్రవారం ఉదయం ప్రారంభం అయ్యింది. తొలి విడతలో 21 రాష్ట్రాల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పలువురు నేతలు ఇప్పటికే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం –మిగతా 2వ పేజీలో

## యూపీలో...యువ రాజుల జంట
# సినిమా షూటింగ్
**గత ఎలక్షన్లలో ప్రజలు కాంగ్రెస్‌ని తిరస్కరించారు**

వద్దని చెప్పినా వాళ్లు మళ్లీ వస్తున్నారు

ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



*అమ్రోహా ఏప్రిల్ 19(నిఘా న్యూస్):* కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పై ప్రధాని నరేంద్ర మోదీ పలు వ్యాఖ్యలు చేశారు. గత ఎలక్షన్లలో ప్రజలు వారిని తిరస్కరించినా వారు మళ్లీ తమకు ఓటు వేయాలంటూ ప్రజల ముందుకు వస్తున్నారంటూ –మిగతా 2వ పేజీలో

## తెలంగాణలో భారీగా నామినేషన్లు



*హైదరాబాద్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):* తెలంగాణలో నామినేషన్ దాఖలు ప్రక్రియ ఊపందుకుంది. వివిధ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు –మిగతా 2వ పేజీలో

## బెంగాల్‌లో... బిజెపి కోసం
# పనిచేస్తున్న కాంగ్రెస్
**ఇండియా కూటమిని ఏర్పాటు చేసిందే నేనే**

తృణమూల్ కాంగ్రెస్‌పై వామపక్షాల కుట్ర

కాంగ్రెస్‌పై మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు



**పశ్చిమ బెంగాల్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** ఎన్నికల ప్రచారంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో ఉన్న పార్టీలపైనే ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీతో కలిసి కాంగ్రెస్, వామపక్షాలు తృణమూల్ కాంగ్రెస్‌పై కుట్ర పన్నుతున్నాయని మమత తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిని ఏర్పాటు చేసిందే తానేనని అలాగే కూటమికి ఇండియా అనే పేరు కూడా తానే పెట్టినట్లు –మిగతా 2వ పేజీలో

# అసైన్డ్ భూములను తిరిగి ఇచ్చేస్తాం
**పౌరుల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డ బిఆర్ఎస్**


వంద రోజుల్లో అనలేదు కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కేసులే

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం త్వరలోనే రుణ మాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటున్నామని తెలిపారు. మేడిగడ్డ కూలింది అంటే అది ప్రజల లక్ష కోట్ల సొమ్ము ఉందన్నారు. ప్రజలకు తెలియకూడదా, దాచి పెట్టడం సరికాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌లో చాలా మంది బ్లాక్ –మిగతా 2వ పేజీలో



## ఏపీలో ట్రిబుల్ ఇంజన్
# పాలన
**నామినేషన్ దాఖలు చేసిన పురందేశ్వరి**

కేంద్రమంత్రి వికె సింగ్ హాజరు

రాజమండ్రి ఏప్రిల్ 19(నిఘా న్యూస్): ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన అవసరమని బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి బీజేపీ –మిగతా 2వ పేజీలో

# అవినీతి చక్రవర్తి జగన్
**జగన్ పేరు మార్చి.. జే..గన్ రెడ్డిగా నామకరణం చేసిన బాబు**

కేంద్రం అండతో ఎపిని అభివృద్ధి చేద్దాం

అన్ని వర్గాలను మోసం చేసిన ఘనుడు జగన్

కర్నూలు జిల్లా ఆలూరు సభలో చంద్రబాబు



**కర్నూలు ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అవినీతి చక్రవర్తి జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రాబోతోందని, ఎపికి పట్టిన పీడ విరగడ అవుతుందని అన్నారు. కర్నూలు జిల్లా ఆలూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏబీసీడీ వర్గీకరణ తెచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ –మిగతా 2వ పేజీలో

# బాబుకు ఓటేస్తే పథకాలన్నీ గల్లంతే
**ఫ్యాన్‌కు ఓటేస్తేనే పెన్షన్లు వస్తాయి**

దోచుకోవడానికి కూటమిగా వస్తున్న నేతలు

రాష్ట్ర భవిష్యత్ కోసం వైసిపినే గెలిపించాలి

కాకినాడ సిద్దం సభలో బాబుపై జగన్ విసుర్లు



*కాకినాడ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):* ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని, పొరపాటున చంద్రబాబు కూటమికి ఓటేస్తే పథకాలన్నీ రద్దు అవుతాయని ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రజలను హెచ్చరించారు. చంద్రబాబు సాధ్యం కాని హామీలిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రాన్ని దోచుకునేందుకు కూటమిగా ఏర్పడ్డారని ఆరోపించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ జిల్లాలో జరుగుతున్న –మిగతా 2వ పేజీలో

## ప్రత్యేక హెూదాను... మోడీకి తాకట్టు పెట్టిన జగన్
**బీజేపీ మెడలు వంచి హెూదా తెస్తాం అన్న జగన్**

కేసుల భయంతో హెూదా అంశాన్ని మరిచిపోయారు

కర్నూలు జిల్లా ఆదోని బహిరంగ సభలో షర్మిల

02



## బెంగాల్‌లో... బిజెపి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

చెప్పుకొచ్చారు. ఇంత చేస్తే పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ బీజేపీ కోసం పనిచేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీని ఓడిరచాలంటే కాంగ్రెస్, వామపక్షాలకు ఎవరూ ఓటు వేయొద్దని ప్రజలకు మమత పిలుపునిచ్చారు.

మమత చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. మమత చేసిన ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎలా స్పందిస్తుందో చూడాలి. ఇండియా కూటమిలో తృణమూల్ కాంగ్రెస్ భాగమే అయినా, లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం పశ్చిమ బెంగాల్‌లో ఒంటరిగానే బరిలోకి దిగింది. కాంగ్రెస్‌కు సీట్లు కేటాయించలేదు. ఈ నేపథ్యంలోనే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారా లేదంటే మరేద్కెనా ఉందా అనేది కాంగ్రెస్ స్పందన బట్టి తెలుస్తోంది.దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగుతోంది. తొలి విడత శుక్రవారమే జరిగింది. పశ్చిమ బెంగాల్‌లో భారీగా పోలింగ్ నమోద్కెంది. 77శాతం ఓటింగ్ నమోద్కెంది. ఇక సెకండ్ విడత ఏప్రిల్ 26న జరగనుంది. అనంతరం మే 7, 13, 20, 25, జూన్ 1న జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం జూన్ 4న విడుదల కానున్నాయి.

## తెలంగాణలో భారీగా నామినేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

అందజేశారు. భారీ ర్యాలీలతో హెూరెత్తించారు. కరీంనగర్ లోక్‌సభ భాజపా అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున కుటుంబ సభ్యులు నామపత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నిజామబాద్‌లో ధర్మపురి అర్వింద్ నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించారు. హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్‌కర్నూల్ భారాస అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సికింద్రాబాద్ భాజపా అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం భాజపా అభ్యర్థి వినోద్‌రావు, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ, భారాస అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, నిజామాబాద్ భారాస అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్, భాజపా అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీ చంద్‌రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నిజామాబాద్ భాజపా అభ్యర్థి అర్వింద్ విలేడియాతో మాట్లాడారు. ఎంపీగా మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. మోడీ మరోమారు ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో అన్ని పార్టీల కంటే భాజపా ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, భాజపా మధ్యే పోటీ అని, భారాసకు డిపాజిట్లు కూడా దక్కవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికహక్కు లేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## ప్రత్యేక హెూదాను... మోడీకి తాకట్టు పెట్టిన జగన్

**కర్నూలు ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** అధికారం రాక ముందు హెూదా గురించి మాట్లాడిన జగన్ ఆ తర్వాత విషయం మరచి పోయాడని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. బీజేపీ మెడలు వంచి హెూదా తెస్తాం అని చెప్పాడని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్ పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. అధికారం రాగానే కేసుల భయంతో బీజేపీకి భయపడి ఒక్కసారి కూడా హెూదా గురించి మాట్లాడలేదని మండిపడ్డారు. ఒకవేళ రాష్ట్రానికి హెూదా వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వచ్చేవని వివరించారు. ప్రత్యేక హెూదా అనేది రాష్ట్రానికి సంజీవని అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఆదోని బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు.

## అసైన్డ్ భూములను తిరిగి ఇచ్చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మెయిల్ చేశారని ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు. పరిశ్రమలకు క్వాలిటీ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఎవరికైనా సమస్య వస్తే..నా దృష్టికి తెండి ..పరిష్కారం చేస్తా అన్నారు. కానీ పదేళ్ల తేల్చలేదని, కేసీఆర్ ఢల్లీకి వెళ్లినా.. నాజోలికి నువ్వు..నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాంటి వారిపై కేసులు పెడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలి అంటే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.7 వేల కోట్ల బ్యాలెన్స్ ఉంది అంటున్నారు బీఆర్ఎస్ వాళ్ళు.. కాని అప్పటికే ఖజానా 3960కోట్లు ఉందని తెలిపారు. రూ. 7 వేల కోట్లు ఎవరు తిన్నారు.. ఎటు పోయాయి.. ఎవరి అకౌంట్ లోకి పోయాయని ప్రశ్నించారు. వాస్తవాలు కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలల్లో మేము రూ.26 వేల కోట్ల అప్పులు కట్టినామన్నారు. రూ.3927 కోట్ల పవర్ సబ్సిడీ చెల్లించామన్నారు. డ్కెట్ మధ్యాహ్నం భోజనం నిధులు మహిళా సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. ఆర్థిక పరిస్థితిపై చర్చకు నేను సిద్ధమన్నారు. మార్చి నుండి 15673 మెగావాట్ల డిమాండ్ వచ్చిందని, అయినా కట్ లేకుండా పవర్ అందించామని క్లారిటీ ఇచ్చామన్నారు. ఏప్రిల్, మే లో కూడా పవర్ డిమాండ్ ఎంత పెరిగినా అందుబాటులో ఉంచాం విద్యుత్ అని తెలిపారు. ఎన్టీపీసీ నుండి విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగదారులకు అందిస్తే 8 నుండి 9 రూపాయల యూనిట్ ఖర్చు అవుతుందన్నారు. కానీ సోలార్ పవర్ పెడితే ఐదు రూపాయలకే వచ్చే 25 ఏళ్లకు సప్లై చేస్తాం అంటున్నాయని, అధిక రేటు ఎందుకు పెట్టినట్టు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వ్యవహారం పైశాచికతత్వం ఉందన్నారు. రూ. 20 కి యూనిట్ విద్యుత్ కొన్నదని అన్నారు. గ్రీన్ పవర్ ని రాష్ట్రానికి తక్కువ ధరకు అందిస్తామన్నారు. ఏడాది కూడా ఉండదు అంటాడు ఒకాయన సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్ తలకిందులు తపస్సు చేసినా ఢోకా లేదన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు. వాటాగా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేల 235 కోట్లు అని తెలిపారు. నదిలో నా వాటా ఎంత అనేది తేల్చాలన్నారు. కానీ పదేళ్ళ తేల్చలేదని, కేసీఆర్ ఢల్లీకి వెళ్లినా నాజోలికి నువ్వు నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే.. వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు.

# పిట్టల దొరకు... కేసీఆర్ తాతయ్య

(మొదటిపేజీ తరువాయి)



ఎందుకు ప్రాజెక్టులు కట్టలేదని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సహకరించలేదన్నారు. పరిశ్రమలను జిల్లాకు తీసుకురాలేదని కానీ మళ్లీ కేసీఆర్ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో పాలమూరు గురించి ఏనాడు మాట్లాడలేదన్నారు. ప్రజలు కారును బొంద తీసి పాతి పెట్టారని ఎద్దేవా చేశారు. కారును తూకం పెట్టి అమ్ముదేనని సెట్కెర్లు గుప్పించారు. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్ అని చెప్పారు. ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడు కుంటానని స్పష్టం చేశారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వమని స్వయం సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నామని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వక పోయినా తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టంచేశారు. కేంద్రం నుంచి రూ.30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గజ్వేల్ దొరలు %-% గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పాలమూరుకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలమూరుకి ఇప్పుడు సువర్ణ అవకాశమొచ్చిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత తమదని తెలిపారు. విరీ బిడ్డగా అడుగుతున్న ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించాలని కోరారు. బీజేపీ నేత డీకే అరుణ మోదీ పార్టీలో ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఎందుకు తేలేకపోయిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విరీద శాపనార్థాలు పెడుతున్నారని మండి పడ్డారు. 100 రోజులు కాకముందే ప్రభుత్వాన్ని కులదోయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పదేళ్ల రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోదీ పాలమూరుకు చేసిందేవిరీ లేదన్నారు. నాడు పలుగు, పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేవారని చెప్పారు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడ్కె దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ఠ పెంచారని అన్నారు. వంశీ చంద్ రెడ్డి ని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పాలమూరు కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టాం. పదేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తెచ్చారా పార్లమెంటులో నిద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలని రేవంత్ ప్రశ్నించారు.

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. పాలమూరు %-%రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తెచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం మూడునెలలు మాత్రమే అయ్యిందని, పిట్టల దొరకు తాతయ్యగా కేసీఆర్ తయారయ్యారని విమర్శించారు. పాలమూరుకు కేసీఆర్ చేసిందేవిరీ లేదన్నారు. పనిలోపనిగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణపైనా విరుచుకుపడ్డారు. పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేసీఆర్ పాలనను చూశామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, తమను ఓడిరచేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని, పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేవిరీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే రెండు ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు.

## నామినేషన్లు వేసిన... ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

**అమరావతి ఏప్రిల్19(నిఘా న్యూస్):** ఎపిలో ఒకేరోజు ముగ్గురు కుటుంబ సభ్యులు నామినేషన్లు వేశారు. టిడిపి నుంచి చందరబాబు పక్షాన ఆయన భార్య భువనేశ్వరి కుప్పంలో నామినేషన్ దాఖలు చేశారు. హిందూపురంలోఆమె అన్న బాలకృష్ణ కూడా శుక్రవారం నామినేషన్ వేశారు. ఇకపోతే రాజమండ్రిలో వీరి పెద్దక్క పురంధేశ్వరి బిజెపి అబ్యర్థిగా నామినేషన్ వేశారు. మంగళగిరిలో లోకేశ్ నామినేషన్ వేస్తారు. హిందూపురంలో బాలకృష్ణ తన సతీమణి వసుంధరతో కలిసి హిందూపురం ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కు వేస్తున్న సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. నామినేషన్ పత్రాల్లో ఆయన తన ఆస్తులు, అప్పుల వివరాలను అఫిడవిట్ లో చూపించారు. దీని ప్రకారం బాలకృష్ణ ఆస్తుల విలువ రూ.81.63 కోట్లు కాగా, ఆయన భార్య వసుంధర ఆస్తుల విలువ రూ.140 కోట్ల 38 లక్షల 83 వేలుగా ఉంది. ఆయన కుమారుడు మోక్షజ్ఞ ఆస్తుల విలువ రూ.58 కోట్ల 63 లక్షల 66 వేలుగా ఉంది. అటు, అప్పులకు సంబంధించి బాలకృష్ణకు రూ.9 కోట్లు 9 లక్షల 22 వేలు అప్పు ఉన్నట్లు



అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఆయన భార్య వసుంధర అప్పులు రూ.3 కోట్ల 83 లక్షల 89 వేలుగా చూపించారు. బాలకృష్ణ నామినేషన్ కు ముందు ఆయన సతీమణి వసుందర దేవితో కలిసి సెంటిమెంట్ గా ఉన్న సుగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన కారులో ఆర్వో కార్యాలయానికి చేరుకుని మధ్యాహ్నం 12:30 గంటలకు నామినేషన్ వేశారు. నామినేషన్ అనంతరం బాలకృష్ణ బయటకు రాగా నాయకులు ఆయన్ని పైకెత్తుకొని జ్కె బాలయ్య జ్కె జ్కె బాలయ్య అని నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఇక్కడ ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబు తరఫున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేశారు. స్థానిక ప్రసన్న వరదరాజ స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ సమర్పించారు. అటు, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురంధేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే, కొండెపి టీడీపీ అభ్యర్థిగా డోలా బాలవీరాంజనేయ స్వామి, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన), యర్రగొండపాలెంలో గూడూరు ఎరిక్సన్ (టీడీపీ), కావలిలో కావ్య కృష్ణారెడ్డి (టీడీపీ), విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గద్దె రామ్మోహన్ (టీడీపీ) తరఫున ఆయన సతీమణి అనూరాధ, గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం నుంచి తెనాలి శ్రావణ్ కుమార్ (టీడీపీ), మంగళగిరి నుంచి వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే, పాలకొల్లులో టీడీపీ అభ్యర్థి నిమ్మల రామానాయుడు సైకిల్ పై వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. రాజమండ్రిలో కేందరమంత్రి వికె సింగ్ , బిజెపి, కూటమి నేతలు వెంటరాగా పురంధేశ్వరి నామినేశన్ దాఖలు చేశారు.

# అవినీతి చక్రవర్తి జగన్

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. రాష్ట్రాన్న జగన్ 13లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చి, ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తామన్నారు. తెచ్చారా అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే స్థానిక సంస్థలకు ప్రాధాన్య మిస్తామని, గ్రామాల్లో సర్పంచ్‌లకే అధికారం ఉంటుందని హావిరీ ఇచ్చారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, కేంద్రం సహకారం కూడా రాష్ట్రానికి అవసరమన్నారు. 'వైకాపా పాలనలో ప్రజల ఆదాయం పెరిగిందా, విద్యపై పెట్టిన ఖర్చు ఎంత వచ్చిన ఫలితాలేంటి? వైకాపా నేతలు దోచింది ఎంత దాదుచుకున్నది ఎంత రాష్ట్రంలోనే అత్యంత ధనికుడు జగన్. ఇష్టానుసారం భూములు దోచుకున్నారు. జగన్ చేసే పనులకు చెప్పే మాటలకు పొంతన ఉందా రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా



ఇవ్వలేదు. ఒక్క పరిశ్రమ తెచ్చారా ఒక్క ఉద్యోగం ఇచ్చారా ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ఆరోగ్యాలతో ఆడుకునే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు మండిపడ్డారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో రాష్ట్ర ప్రజలు గెలిపించబోతున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంపీటీసీని ఎంపీగా గెలిపించ బోతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర మార్చే కీలక తరుణమిది. ఏపీ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు ఇవి. ఆలూరు అదరగొట్టింది.. కర్నూలు సై అంటూ కాలు దువ్వింది. వైసీపీని చిత్తుగా ఓడిరచడం కూటమికే సాధ్యం. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. కేంద్ర సహకారం కూడా ఏపీకి అవసరం. సాధారణ కార్యకర్తకు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత టీడీపీదే. ఎంపీటీసీని ఎంపీగా నిలబెట్టి గెలిపించబోతున్నాం. టీడీపీ అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు అన్నారు. జగన్ పేరు మార్చి.. జే..గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను' అని చంద్రబాబు అన్నారు. అధికారం ఇస్తే అన్ని రంగాలను, వ్యవస్థలను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. అధికారం ఇస్తే బాధ్యతగా ఉండాలని, జగన్‌రెడ్డి మాత్రం అహంకారంతో విర్ర వీగుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ అప్పుల కుప్పగా మారిందని, రాష్ట్రంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని విమర్శలు గుప్పించారు.

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ ప్రతీకార దాడులు

(మొదటిపేజీ తరువాయి)

చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశం క్షిపణలను ప్రయోగించినట్లు అమెరికాకు చెందిన ఓ సైనికాధికారి వెల్లడిరచారు. ఇరాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించినట్లు వార్తలు వెలువడిన కాసేపటికే సదరు అధికారి ఈ విధంగా స్పందించారు. తమ దేశంపై పరిమిత స్థాయిలో దాడికి దిగినా పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని ఇజ్రాయెల్‌ను ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ హెచ్చరించిన రోజు వ్యవధిలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాము మరింత భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. అవి ఏంటనేది ఇంకా అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెల్లడిరచలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉన్నాయి. మరోవైపు ఇరాన్ తమ గగనతల రక్షణ వ్యవస్థను యాక్టివేట్ చేసినట్లు అక్కడి అధికారిక విరీడియా ఐఆర్ఎన్ఏ వెల్లడిరచింది. అలాగే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సైతం సిద్ధం చేసింది. గుర్తు తెలియని మినీ డ్రోన్లను ధ్వంసం చేయడానికి ఈ చర్య తీసుకొన్నట్లు ఓ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ ఇరాన్ విరీడియా ఐఆర్ఐబీ వెల్లడిరచింది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడి ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ భావిస్తోంది. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన ఏడుగురు సైనికాధికారులు మృతి చెందారు. దానికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన ఇరాన్.

## ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన

(మొదటిపేజీ తరువాయి)


పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శుక్రవారం నాడు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. పురంధేశ్వరి నివాసం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు వీకే సింగ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, ఎన్డీయే కూటమి అభ్యర్థులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలు తన నామినేషన్ ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారని చెప్పారు. సమన్వయ కవిరీటీలు ఏర్పాటు చేసుకుని మూడు పార్టీల క్యాడర్‌ను ఎన్నికల్లో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. ఏపీలో ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. ఏపీలో కొత్త పరిశ్రమలు రావటం లేదని చెప్పారు. మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు, ఎస్సీలకు సీఎం జగన్ రెడ్డి అన్యాయం చేశారని విరుచుకుపడ్డారు. దళిత డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడ్కెన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును జగన్ పక్కన కూర్చోబెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గోదావరి ప్రక్షాళన కోసం కేంద్రం రూ.57 కోట్లు మంజూరు చేసినా వైసీపీ ప్రభుత్వం ఎందుకు పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని నిరుపయోగంగా మార్చారని దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యూపీలో... యువ రాజుల జంట సినిమా షూటింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఆయన అన్నారు. యూపీలోని అమ్రోహాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు బీజేపీపై దాడి చేసి బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపుల బుట్టను మోస్తున్నాయని మోదీ ఆరోపించారు. ప్రజలు తమ పార్టీవైపే ఉన్నారంటూ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట ఆహ్వానాన్ని తిరస్కరించినందుకు సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ పై మోదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ అయ్యిందని, అదేవిధంగా తమతో కలిసి పోటీ చేస్తున్న పార్టీలు కూడా ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్నాయన్నారు. ఖచ్చితంగా అత్యధికంగా సీట్లు గెలుచుకుంటామని ఆయన అన్నారు. అయితే, యూపీలో మొత్తం 63 స్థానాల్లో సమాజ్ వాదీ పార్టీ తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇటు కాంగ్రెస్ పార్టీ 17 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే, గత పార్లమెంటు ఎలక్షన్లలో కూడా సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. అయితే, ఎక్కువ సీట్లు సాధించలేకపోయాయి. ప్రస్తుత యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ కూడా ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత అసెంబ్లీ ఎలక్షన్స్ అనంతరం ఆయనను ముఖ్యమంత్రిగా బీజేపీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఇద్దరు యువరాజుల జంట సంచరిస్తోందని, తమ సినిమా షూటింగ్ జరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. ఈరోజు తొలి విడత పోలింగ్ జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో ప్రసంగించారు. కానీ ఇండియా కూటమిలోని ప్రజల శక్తి అంతా గ్రామాలను, గ్రామీణ ప్రాంతాలను వెనుకబడి ఉండేలా చేస్తుంది. అమ్రోహా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ వంటి ప్రాంతాలు ఈ మనస్తత్వం నుండి అతిపెద్ద నష్టాన్ని చవిచూశాయి. దేశంలో టెక్స్‌ట్కెల్ పరిశ్రమను ప్రోత్సహించేందుకు బీజేపీ ప్రభుత్వం టెక్స్‌ట్కెల్ పార్కును నిర్మిస్తుందన్నారు. అమ్రోహా గార్మెంట్ పరిశ్రమ కూడా దీని నుండి ప్రయోజనం పొందుతుంది. ఇది మరింత ఎక్కువ ఉపాధిని సృష్టిస్తుంది. ఇక్కడి మిత్రులు కూడా బిజెపి ప్రభుత్వ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ముద్రా యోజన ప్రయోజనాలను పొందుతున్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వంలో ఏం జరిగినా అది కేవలం ట్రైలర్ మాత్రమే. మరోసారి ఇద్దరు యువరాజులు నటిస్తున్న చిత్రం షూటింగ్ యూపీలో జరుగుతుండగా ప్రజలు ఇప్పటికే తిరస్కరించారు.

## దేశవ్యాప్తంగా... తొలిదశ పోలింగ్ పూర్తి



(మొదటిపేజీ తరువాయి)

శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామల్కెతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తీకేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో ఓ గంట ముందుగానే పోలింగ్ ముగియనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హెూరా హెూరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ ల్కెన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. దీంతో మధ్యాహ్నం సమయానికే మంచి పోలింగ్ శాతం నెలకొనే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# బాబుకు ఓటేస్తే పథకాలన్నీ గల్లంతే

(మొదటిపేజీ తరువాయి)

మేమంతా సిద్ధం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. కాకినాడలో ఉప్పొంగి ప్రవహిస్తున్న నిండు గోదావరి కనిపిస్తోందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం వైసీపీని గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీకీ ఓటేస్తే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే అవ్వతాతలకు రూ.3 వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారని విమర్శించారు. ఫ్యాన్‌కు ఓటేస్తే ఇంటింటికి పౌర సేవలు అందుతాయని పేర్కొన్నారు. బాబుకు ఓటేస్తే.. పశుపతి నిద్రలేచి వదలా బొమ్మాళి అంటాడని సీఎం జగన్ మండిపడ్డారు. 2014లో కూటమి తరఫున పోటీ చేసి ఇచ్చిన రుణమాఫీ, పొదుపు సంఘాల రుణమాఫీ, అర్హుల్కెన వారికి మూడుసెంట్ల స్థలం ఇవ్వలేదని, సింగపూర్‌కు మించి నగరాలను నిర్మించలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు వద్ద ప్యాకేజీలు తీసుకున్నారని దుయ్యబట్టారు. పెళ్లిళ్ల పేరిట వివాహవ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని అన్నారు. జ్వరం వచ్చినా హైదరాబాద్‌కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటూ పిఠాపురాన్ని అవమాన పరుస్తున్నాడని పేర్కొన్నారు. బాబు ప్రయోజనం కోసం సొంత పార్టీ అభ్యర్థులను సైతం మార్చివేస్తు న్నాడని ఆరోపించారు. ఎన్నికలకు కేవలం 25 రోజులే ఉన్నాయని జ్కెత్రయాత్రకు సిద్ధమని ప్రజలంతా సింహగర్జన చేస్తున్నారని తెలిపారు. మంచి చేసిన విరీ బిడ్డకు తోడుగా ఉండేందుకు విరీరంతా సిద్ధమా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో పేదల వ్యతిరేక వర్గాన్ని చిత్తుగా ఓడిరచాలని పిలుపునిచ్చారు. పెత్తందారుల అనుకూల వర్గానికి, పేదల అనుకూల వర్గానికి క్లాస్ వార్ జరుగుతోందన్నారు సీఎం జగన్. విరీరేసే ఓటు.. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తని అన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. దోచుకోవడం, దాచుకోవడం బాబు మార్క్ పాలన అని మండిపడ్డారు. రెండు ఓట్లు ఫ్యాన్ విరీద వేస్తే జగన్ మార్క్ పాలన కొనసాగుతోందన్నారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సెట్కెర్లు వేశారు. చంద్రబాబు సిట్ అంటే, సిట్ స్టాండ్ అంటే స్టాండ్ అన్నట్లుగా దత్తపుత్రుడి పరిస్థితి ఉంటుందని విమర్శించారు. కాకినాడలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన మేమంతా సభలో పాల్గొన్న వైఎస్ జగన్. బాబు ఏం చెప్పినా జీహుజూర్ అంటూ ప్యాకేజీస్టార్ ఉ



ంటాడని ఎద్దేవా చేశారు. టీడీపీతో జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకోవడం పైనా జగన్ విమర్శలు గుప్పించారు. ఇది వ్యక్తిత్వం ఉన్న పార్టీలు కలిస్తే ఏర్పడిన కూటమి కాదని మిగతా పార్టీల్లోకి చంద్రబాబు తన మనుషులను పంపితే ఏర్పడిన కూటమి విమర్శించారు. దత్తపుత్రుడు టికెట్లు ఇస్తే ఏర్పడిన కూటమి కాదు దత్తపుత్రుడికి ఎన్ని టికెట్లు ఇవ్వాలో ఆ టికెట్లలో ఎవరు పోటీ చేయాలో చివరకు ఆ ప్యాకేజి స్టార్ కూడా ఎక్కడ పోటీ చేయాలో కూడా చంద్రబాబు నిర్ణయిస్తేనే ఏర్పడిన పొత్తు అని అన్నారు.

## కర్నూలులో జిల్లాస్థాయి చెస్ పోటీలు

**పోస్టర్‌ను ఆవిష్కరించిన పాఠశాల చైర్మన్ కేజే రెడ్డి**



**కర్నూల్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఈనెల 21వ తేదీ (ఆదివారం) ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ చైర్మన్ కె.జె రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 100 మందికి పైగా క్రీడాకారులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పోటీలు జిల్లా చెస్ అసోసియేషన్ అనుమతితో ఎస్.ఎస్.ఎస్. అకాడమీ ఆధ్వర్యంలో తమ విద్యా సంస్థ నిర్వహిస్తుందని తెలిపారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. పోటీల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జస్మిత్ షేఖాన్, కోఆర్డినేటర్ గోపిక, పోటీల నిర్వహకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిఐటియు నుండి ఐఎఫ్టియులో చేరికలు



**కారేపల్లి ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం మాదారం స్టీల్ ప్లాంట్ రైల్వేసైడింగ్ కార్మికులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఐఎఫ్టియులో ఈరోజు ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి భారత కార్మిక సంఘాల సమైక్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య సమక్షంలో చేరటం జరిగింది. మాదారం డోలమైట్లో కాంట్రాక్టర్ల రాజ్యం నడుస్తుందన్నారు. డోలమైట్ అధికారుల పర్యవక్షణ కొరబడిందని, దీని మూలాన కార్మికులకు 26 మాస్టర్ల పనిదినం తోపాటు చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు, సెలవులు లేకుండా కోల్పోయారన్నారు. కేవలం నెలలో 17 రోజులు మాత్రమే పని దినం కాంట్రాక్టర్ ఇవ్వడం వలన కార్మికులు పూటగడమే కష్టంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదిమంది కార్మికులు సీఐటీయు నుండి చేరడం అభినంద నీయమని అన్నారు కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే నికార్సైన యూనియన్ ఐఎఫ్టియు అని అన్నారు. చేరిన కార్మికుల వివరాలు షేక్ పాష బాదావత్ వీరు ఇస్లావత్ హుస్సేన్ షేక్ ఇబ్రహీం జి లక్ష్మీనారాయణ బి కళావతి బి వీరన్న ఎస్ ప్రసాద్ ఎస్కే నాగుల్ మీరా జి.రవికుమార్ లు చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కోయల శ్రీనివాస్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద డివిజన్ నాయకులు గూగుల్ తేజ సింగరేణి రిటైర్డ్ ఐఎఫ్టియు నాయకులు ధారావత్ శక్రు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ఓఆర్ఎస్ పంపిణీ



**కారేపల్లి ఏప్రిల్ 19( నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కారేపల్లి మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ దయామణి ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల దృష్టిని ఉంచుకొని అధికారుల ఆదేశాల మేరకు ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసినట్లు దయామణి తెలిపారు. ఇదేవిధంగా సర్కిల్ పరిధిలోనే ఏనుకూరు కామేపల్లి మండలాల్లో కూడా ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు దయామణి తెలిపారు.

## కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించిన పరిశీలకులు



**విశాఖపట్నం ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనా నిగం, విశాఖపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రెంగ రాజన్ భీమిలి, తూర్పు, దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు సౌమ్య పాండే జైన్, ఉత్తర, పశ్చిమ గాజువాక, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు అక్తా జైన్ లు జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ఏర్పాటు చేసిన వివిధ మానీటరింగ్ కమిటీ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అక్కడున్న అధికారులను ఆరా తీశారు. అక్కడ పరిస్థితిని గమనించిన వారంతా స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో వివిధ అంశాలపై సమీక్షించిన వారు కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. ఈ క్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ ఆయా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై వ్యయ పరిశీలకుల బృందానికి వివరించారు. వెబ్ కాస్టింగ్, ఎంసీఎంసీ, కంప్లైంట్ మానీటరింగ్ కేంద్రాలను సందర్శించిన బృంద అధికారులు అక్కడ అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. డాష్ బోర్డు, జియో ట్యాగింగ్ ద్వారా వాహనాల రాకపోకలు, ఇతర ప్రక్రియలను ఆన్ లైన్ ద్వారా పరిశీలించారు.

## జగన్‌కు ఓటు అడిగే హక్కు ఉందా ..?

**సంపూర్ణ మద్య నిషేధం చేసిన తర్వాతే**
**ఓట్లు అడుగుతాను అన్న జగన్ : దేవినేని ఉమ**



**అమరావతి ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మరోసారి ఎక్స్ (ట్విటర్) వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం విషయమై జగన్ అబద్ధపు హామీలు ఇచ్చారని మండిపడ్డారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. ఐదేళ్లుగా హామీని అటకెక్కించారంటూ ఫైర్ అయ్యారు. జే-బ్రాండ్ నాసిరకం మద్యానికి పేదల ప్రాణాలు బలి చేశారని విమర్శించారు. తయారీ నుండి అమ్మకం వరకు అంతా అస్మదీయులేనన్న దేవినేని, నాణ్యమైన కంపెనీలపై నిషేధం అమలు చేశారని ధ్వజమెత్తారు. అంతులేని ధన దాహంతో పేదల జేబులు కొల్లగొట్టి సొంత ఖజానా నింపుకున్నారన్నారు. మద్యం ఆదాయం తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారని జగన్‌పై మండిపడ్డారు. మద్య నిషేధం చేశాకే మళ్లీ ఓట్లు అడుగుతానన్న వైఎస్ జగన్‌కు నేడు ఓటు అడిగే హక్కు ఉందా అని

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ ముత్తినేని



**కోదాడ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో తోట. సాంబయ్య( లేట్) నీలమ్మ కుమారుడు వేణు రాజి వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు తూనం వెంకటేశ్వరరావు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం కితా లక్ష్మీనారాయణ గురవయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పోలింగ్ లక్ష్యం

**ఓటరు చైతన్య ర్యాలీలో**
**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





**సంగారెడ్డి ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** జిల్లాలో రానున్న పార్లమెంటే ఎన్నికల్లో శత శాతం పోలింగ్ జరిగేలా ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం రైతు అవగాహన ర్యాలీలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా వ్యవసాయ అధికారి నరసింహతో కలిసి, రైతులు ఎడ్ల బండ్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సంగారెడ్డి పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, మిగిలిన మూడు నియోజకవర్గాలు ఆందోల్ నారాయణఖేడ్, జహీరాబాద్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లో శత శాతం పోలింగ్ జరిగాలా వివిధ రకాల ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఈ వచ్చే నెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని పోలింగ్ శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఇందుకోసం బి ఎల్ వో లు స్థానిక సంస్థల అధికా రులు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకుల సహాయంతో గ్రామాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్ రెడ్డి, రైతు సమ న్వయ సమితి సభ్యులు, యువతీ యువకులు, స్వచ్ఛంద సంస్థలు,వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ ఎంపీ స్థానానికి ఆరు నామినేషన్లు

**పత్రాలు స్వీకరించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున**



**విశాఖపట్నం ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** విశాఖపట్నం పార్లమెంటు స్థానానికి రెండో రోజు శుక్రవారం ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి. బహుజన సమాజ్ వాదీ పార్టీ నుంచి పెదపెంకి శివప్రసాద్, దళిత బహుజన పార్టీ నుంచి బన్న రమేష్, స్వతంత్ర అభ్యర్థులుగా సొండి కృష్ణ, మొహమ్మద్ గౌస్ ముద్దీన్ ఖాన్, చప్పిడి రాము జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జునను తన ఛాంబర్లో కలిసి ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలు అందజేయగా నవ భారత నిర్మాణ సేవా పార్టీ నుంచి చింతాడ సూర్యం రెండు సెట్లు సమర్పించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. రెండో రోజు ఉదయం 11.00 నుంచి సాయంత్రం 3.00 గంటల వరకు సాగిన ప్రక్రియలో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పరిశీలించి సహకరించారు.

## ఈటలను కలిసిన ఉప్పల్ బిజెపి నేతలు



**ఉప్పల్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను ఉప్పల్ డివిజన్ బిజెపి శ్రేణులతో పాటు ఉప్పల్ డివిజన్ బిజెపి సెక్రెటరీ ఆడేపు రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆడేపు రమేష్ మాట్లాడుతూ నామినేషన్ వేసిన సందర్భంగా ఈటలను సత్కరించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి మోడీ గత పది సంవత్సరాలుగా ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఈటల రాజేందర్ గెలుపుకు దోహద పడతాయని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈటల రాజేందర్ అన్ని పార్టీలకు సుపరిచితుడని, కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచి వ్యాక్సిన్ అందించడంలో తన వంతు కృషి చేశారని పేర్కొన్నారు. మల్కాజ్గిరిలో ఈటల రాజేందర్ గెలుపును ఎవరు అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకులు గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ, ఈగల లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఏనూరు యాదగిరి, విఠల్రావు, రాజేందర్, గొరిగె వెంకటేష్, దువ్వాళ రమేష్, పునేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో వైసీపీ ఎమ్మెల్యే నామినేషన్



**యలమంచిలి ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు (కన్నబాబు) వైసీపీ శాసన సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. భారీ జన సందోహం నడుమ అట్టహాసంగా ర్యాలీగా బయలుదేరి రిటర్నింగ్ అధికారికి నామినేషన్లు సమర్పించారు. నామినేషన్ అనంతరం యలమంచిలి సెంటర్ లో ఓటర్లను ఉద్దేశించి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడారు. నియోజకవర్గం మొత్తం 185 రోజులు గడప గడపకు వెళ్ళి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాభివృది అందించాము.

ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు ఖాయమని కేవలం మెజార్టీ కోసం మాత్రమే పాటు పడాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే కన్నబాబు విజ్ఞప్తి చేశారు. అనంతరం (ఎంపీ అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేయాలని, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో గెలుపుకు పునాదులని, నేడు జిల్లాలో జరిగే పోయే పోటీ నీతికి అవినీతికి అని, అతి సామాన్యుడైన తనను ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టిన ఘనత సిఎం జగన్ కే దక్కుతుందని, అందరికీ అందుబాటులో ఉంటే ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆదరించే దిశగా తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సత్యవతి, వైసీపీ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ వైసీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మనువాదాన్ని ఓడించి... రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**



**హన్మకొండ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన మనువాదాన్ని ఒడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంయుక్తంగా నిర్వహించిన భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్ లో జరిగింది. ఈ సదస్సుకు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, ఎఐఎవైయస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందిప్ అధ్యక్షత వర్గం నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న పి. శంకర్ మాట్లాడుతూ మహనీయులైన పూలే,అంబేద్కర్, జగ్ జీవన్ రామ్ ల జయంతుల మహోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణకై అందరూ కంకణ బద్దులు కావాలన్నారు. విముక్త చిరుతల కక్షి (విసికె)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య,ఉద్యోగం, ఆస్తులు,సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదం దూరం చేసిందన్నారు.మానవ హక్కులను అందించిన రాజ్యాంగాన్ని 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదే పదే ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను అర్థము చేసుకొని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించు కొవాలన్నారు. దళిత వాడల్లోకి వస్తున్న మనువాదాన్ని తరిమికొట్టి అంబేద్కర్ వాదాన్ని,రాజ్యాంగాన్ని ముందుకు తీసుకు రావాలన్నారు. గత పదేళ్ళుగా మోడి ఇచ్చిన ఎ హామీని ప్రజలకు నేరవెర్చ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావ్, రైల్వే జెఎసి చైర్మన్ కొండ్ర నర్సింగరావు, డిబిఎఫ్ రాష్ట్ర మహిళ కార్యదర్శి పులి కల్పన, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా కన్వీనర్ సోమ రాంమూర్తి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగారపు రవి ప్రసాద్, హూమన్ రైట్స్ గవర్నర్ బుంగ జ్యోతి, డిఎస్పి వరంగల్ జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్,బిఎల్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐతం నగేష్,ప్రజా కవి మచ్చ దేవేందర్,డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్, రాష్ట్ర నాయకులు బొర్ర సంపూర్ణ, కొమ్ముల కరుణాకర్,జిల్లా కార్యదర్శి మేకల అనిత,ఎడ్ల అర్జున్,కన్నాల రవికుమార్, సాదు కుమారస్వామి, నర్సింగరావు, జక్కుల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిజెపికి ఓటు అడిగే హక్కు లేదు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**చర్లపల్లి ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గం లోని చర్లపల్లి డివిజన్ లో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ నాయకుల సన్నాహక సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ,ఉప్పల్ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ పాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరి లో ఓటు హక్కు కూడా లేదని మల్కాజ్గిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి ఒక్కసారి రాగిడి లక్ష్మారెడ్డికి అవకాశం ఇవ్వాలని మనందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డి అని తెలిపారు. అనంతరం ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి జహంగీర్ భాష మాట్లాడుతూ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని ఆయన పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గిరి బాబు, ప్రధాన కార్యదర్శి అనిల్ మహేష్ గౌడ్, డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి సేవలో డీకే అరుణ



**నారాయణపేట ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఎన్నికల్లో విజయం సాధించేలా ఆశీస్సులు అందజేయాలని కురుమూర్తి స్వామివారిని వేడుకున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ. ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గంలోని కురుమూర్తి స్వామి వారి క్షేత్రంలో స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మెట్ల మార్గంలో 300 మెట్లు ఎక్కి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ అనంతరం స్వామివారి దర్శనం కోసం వచ్చినట్లు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం అర్చకులు అరుణను ఘనంగా సన్మానించారు.

## నీటి ఎద్దడి నివారణకు కృషి : కలెక్టర్



**నారాయణపేట ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. శుక్రవారం మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి ఇబ్బందు లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అవసరమైన చోట చేతి పంపులను మరమ్మతు చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీరు అన్ని ఇండ్లకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ ఈ మిషన్ భగీరథ ఇంట్రా గ్రిడ్ ఎంపీడీవోలు, మిషన్ భగీరథ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో కాంగ్రెస్ ప్రచారం



**అడ్డగూడూరు ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అడ్డగూడూరు మండలంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు, అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కూరగాయల మార్కెట్లో వ్యాపారస్తుల దగ్గర అరటి పండ్లు విక్రయించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.అనంతరం యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# కేంద్రమంత్రి అబద్ధాల ప్రచారం

**కేంద్రం నుంచి రూ.10లక్షల కోట్లు వచ్చింది అక్షరాల అబద్ధం**

**10 ఏండ్లల్లో వచ్చింది రూ. 3.70లక్షల కోట్లు మాత్రమే**

**రూ.3690 కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పజెప్పిండ్రు**



**హైదరాబాద్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** గత పది సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రూ.10లక్షల కోట్లు ఇచ్చామని ఓ కేంద్ర మంత్రి చెప్పడం అక్షరాల అబద్ధమని, కేవలం రూ. 3,70, 235 కోట్లు మాత్రమే వచ్చాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా చెల్లించిన పన్నుల నుంచి రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాట కూడ రానప్పటికీ ప్రజలను తప్పుదోవా పట్టించే విధంగా ఓ కేంద్ర మంత్రి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.10లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని చేసిన ప్రకటనను తప్పు పట్టారు. కేంద్ర ప్రభుత్వం పదేండ్లల్లో ఇచ్చిన రూ.10లక్షల కోట్లు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పు రూ.7లక్షల కోట్లు ఏమైనామో వారే చెప్పాలన్నారు. శుక్రవారం హైదరాబాద్, బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో టీయుడబ్లూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ లో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గత ప్రభుత్వం రూ.3690 కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పజెప్పిందన్నారు. కానీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధుకు రూ.7వేల కోట్లు కేటాయించామని, ఎన్నికల కమీషన్ అనుమతి ఇస్తే రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం మాకు మైనస్ బడ్జెట్ తో ఈ రాష్ట్రాన్ని అప్పజెప్పింది. ఈ లెక్కన మీరు చెబుతున్న రూ. వేల కోట్లు ఏమైనాయ్? మీరే తిన్నారా? లేక ఆ డబ్బులు ఎక్కడకు పోయినట్లు ఎవరి అకౌంట్లోకి పోయినట్లు ఎవరి దగ్గర ఉన్నయో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ నాలుగు నెలల్లో వడ్డీలు మరియు అప్పులు కలిపి మొత్తం 26,374 కోట్లు చెల్లించామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేయగా రూపాయి రూపాయి పోగేసి గాడిలో పెట్టి ఒకటో తారీఖున ఉద్యోగులకు, పెన్షన్ దారులకు వేతనాలు చెల్లించే స్థితికి తీసుకొచ్చామన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి, రూ. 500 సిలిండర్, ఆసరా పెన్షన్లకు సక్రమంగా నిధులు ఇస్తున్నామన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం ఏండ్ల తరబడి పెండింగ్ పెట్టిన మధ్యాహ్నభోజన ఏజేన్సీ బిల్లులు, ఆశ, అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల స్వీపర్లు, గ్రామ పంచాయతీ స్వీపర్ల వేతనాలు ప్రాధన్యత క్రమంలో చెల్లించామన్నారు. సాంఘీక సంక్షేమ, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో కొన్ని నెలలుగా గత ప్రభుత్వం డైట్ బిల్లులు చెల్లించకుండ పెండింగ్‌లో పెట్టిందని, మేము అధికారంలోకి రాగానే రివ్యూ చేసి పెండింగ్ బిల్లులు చెల్లించామన్నారు. విదేశాల్లో చదివే విధ్యార్థులకు అందించే ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు ఇవ్వకుండ గత ప్రభుత్వం మంజూరు చేసి వెళ్లగా నిధులను మేమే విడుదల చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నాలుగు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థిని సరిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. 65లక్షల మంది రైతులకు రూ.5575 కోట్లు రూపాయలు వారి ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేశామన్నారు. మిగత 5లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల్లో 93శాతం మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చామని వివరించారు. గత ప్రభత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసేస్తారా? అన్న అనుమానాలు ఉండేవి కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు గ్యారంటీని అమలు చేసి ప్రతి మహిళ ప్రయాణం చేసిన జీరో టికెట్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు. మూడు నెలల్లో రూ.1125 కోట్లు ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతంగా మారిందన్నారు. గృహజ్యోతికి రూ.200 కోట్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ కి రూ. 189 కోట్లు, గ్యాస్ సిలిండర్ సబ్సిడికి రూ. 80 కోట్లు, ఉచిత వ్యవసాయ కరెంటుకు రూ. 3924 కోట్లు, రేషన్ బియ్యం సబ్సిడి రూ.1147 కోట్లు రైతు బీమా ప్రిమీయంకు రూ.734 కోట్లు చెల్లించామన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రారంభించిన వడ్డీలేని రుణాల పథకాన్ని గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటకెక్కించిందన్నారు. అధికారంలోకి రాగానే ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను ఆర్థికంగా స్వాలంభన చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇవ్వడానికి ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున లక్షల మంది మహిళలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీసుకున్న రుణాలపై మహిళలకు వడ్డీ చెల్లించామన్నారు.

**రాష్ట్రానికి కొత్త విద్యుత్తు పాలసీ అవసరముంది**

ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్తు రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి కృషి చేయలేదన్నారు. రూ.20 చొప్పున యూనిట్ కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజల మీద భారం మోపిందన్నారు. పవర్ ఎక్సేంజ్‌లో పీక్ హావర్స్ కోసం యూనిట్‌కు రూ.10 చొప్పున మాత్రమే తమ ప్రభుత్వం పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నదని వివరించారు. తమ ప్రభుత్వం రానున్న రోజుల్లో పర్యావరణ హితమైన, చవకైన రినోవేబుల్ ఎనర్జీని రాష్ట్ర ప్రజలకు అందించడానికి కొత్త విద్యుత్తు పాలసీ తీసుకురావడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో విద్యుత్తు కోతలు లేవని, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. గత నెల 8న 15,623 మెగావాట్ల పీక్ డిమాండ్ అందించడం జరిగిందన్నారు. 2030 నాటికి 30వేల మెగావాట్ల పీక్ డిమాండ్ అందించడానికి ప్రణాళికలు రూపొందించుకొని తగిన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. విభజన చట్టంలో 4వేల మెగావాట్ల ఎన్టీపీసీ థర్మల్ విద్యుత్ కేటాయించినప్పటికీ 10 ఏండ్లు అధికారంలో ఉండి విస్మరించి, తెలంగాణకు గుదిబండగానున్న యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటులను ప్రారంభించిన బిఆర్ఎస్ ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం ఎన్టీపీసీ విద్యుత్తు గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. రాబోయే 25 సంవత్సరాలకు సోలార్ విద్యుత్తును యూనిట్‌కు రూ.5.59 చొప్పున అందించడానికి టెండర్లు వస్తున్న నేపత్యంలో యూనిట్‌కు రూ.8 నుంచి 9 చొప్పున ఖర్చు అయ్యే ఎన్టీపీసీతో పీపీఏ చేసుకోవడం లేదని విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై భారం మోపకుండ తక్కవ ధరకు గ్రీన్ ఎనర్జీ అందించే సోలార్, పంప్డ్ స్టోరేజీ, సాలీడ్ వేస్ట్, విండ్ పవర్ ఇచ్చే విధంగా కొత్త పవర్ పాలసీని తీసుకురావడానికి కార్యచరణ ప్రారంభమైందన్నారు.

**ఎన్నికల కోసం నీళ్లు వదిలి గత పాలకులు కరువు సృష్టించారు**

ప్రాజెక్టులలో ఉన్న నీళ్లను ఎన్నికల సమయంలో ఓట్లు పొందడానికి వృధాగా వదిలి గత పాలకులు కృత్రిమ కరువును సృష్టించారని మండిపడ్డారు. కృష్ణా నదిలోని శ్రీశైలం, నాగర్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న నీళ్లను జాగ్రత్త భద్రపరుచుకొని వేసవిలో నీటి ఎద్దడి రాకుండ చూసుకోవాల్సిన బాధ్యతను విస్మరించి ఎన్నికల్లో ఓట్లు పొందడానికి కాలువల వెంట నీళ్లు పారించి వృదాగా సముద్రంలోకి వదిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా కాళేశ్వరంలోని మేడిగడ్డ కుంగిపోవడం వల్ల గత పాలనలోనే నీళ్లను దిగువకు వదిలారన్నారు. గత పాలకులు నీటి యజమాన్య పద్దతులు పాటించకుండ అనేక తప్పిదాలు చేయడం వల్లనే ఇప్పుడు నీటి కొరత ఎదురైందన్నారు. వారు చేసిన తప్పులను సరిదిద్దుతూ నీటి ఎద్దడి సమస్యలను అధిగమించడానికి అధికార యంత్రాంగంతో సమీక్షలు చేస్తూ రూ.100 కోట్లు అందుబాటులో ఉంచామన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మంచి నీటి కొరత రానివ్వమన్నారు. మంచి నీటి ఎద్దడిని ఎదుర్కోనేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇందుకు ఎన్ని నిధులైన వెచ్చిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం రూ.43వేల కోట్లతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ప్రయోజనం కనిపించాలి కదా? ఎందుకు కనిపించడం లేదన్నారు. గత పాలకులు చేసిన తప్పిదాల ప్రభావమే ఆపథకం కనిపించకుండ పోయిందన్నారు.

**ఎవరెన్ని కుట్రలు చేసిన మా ప్రభుత్వానికి ఐదేండ్లు డోకా లేదు**

ఎవరెన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్‌ప్రభుత్వానికి ఐదేండ్లు డోకా లేదన్నారు. ఐదు ఏండ్లు ప్రభుత్వం నిలబడు తుందన్నారు. కోరి కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను తీర్చడానికి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీగా ఈ ఐదు ఏండ్లు ప్రజల లక్ష్యాలు నెరవేర్చే విధంగా పాలన అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలపై పన్నుల భారం మోపకుండ రాష్ట్ర ఆదాయం పెంచుతామన్నారు.

**విద్య హక్కు చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తాము**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధన్యత ఇస్తుందన్నారు. అధికారంలోకి రాగానే మొదటి బడ్జెట్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ భవనాల నిర్మానాలకు రూ.4వేల కోట్లు కేటాయించామన్నారు. త్వరలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకురావడానికి ఆలోచన చేస్తున్నట్టు చెప్పారు. విద్య ను వ్యాపరంగా మార్చాడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తుం దన్నారు. పది ఏండ్లు అమలు కాని విద్య హక్కు చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ప్రయివేటు, కార్పోరేట్ విద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణపై దృష్టి సారించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు.

**పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాము.. కోడ్ తరువాత ఆప్రాంతాల్లో పర్యటిస్తాము**

ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తాము. విధానపరంగా తీసుకునే నిర్ణయాల్లో తప్పని సరిగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకుంటాము. ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ నోటిఫికేషన్ ఇందులో భాగమేనని వివరించారు. ఎన్నికల కోడ్ తరువాత పాదయాత్ర చేసిన ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రైతుల ఆత్మహత్యలపై రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని అన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల అమలు జోడేడ్లుగా పాలన సాగిస్తామన్నారు. సంక్షేమానికి వెచ్చించే నిధులను దుబారాగా చూడొద్దన్నారు. ప్రాధన్యత క్రమంలోనే ఆర్థిక శాఖ నుంచి పెండింగ్ బిల్లులు విడుదల చేస్తున్నట్టు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

## టిడిపిలో చేరిన వారికి ఘన సన్మానం



**చంద్రగిరి ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** పాకాల మండలం స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం మండల టిడిపి నాయకులు శుక్రవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేసి పులివర్తి నానీని ఆఖండ మెజారిటీతో గెలిపిస్తామని నూతనంగా అధికార పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. టిడిపి పార్టీ ఆధ్వర్యంలో వీరికి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దుశ్శాలవ కప్పి,పూలమాల వేసి సన్మానించారు. అధికార పార్టీ విధానాలు నచ్చక తెలుగుదేశం పార్టీలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ లింగయ్య నాయుడు,మాజీ ఎంపిపి భర్త ఆవుల సురేంద్ర,అర్జున్ రెడ్డి,మోహన్,మరికొందరు నాయకులు చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు లింగయ్య నాయుడు,ఆవుల సురేంద్ర,అర్జున్ రెడ్డి,నంగా ప్రదీప్ రెడ్డి, మోహన్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ,చంద్రగిరిలో పులివర్తి నాని గెలుపుకు కృషి చేస్తామని అధికార పార్టీ విధానాలు నచ్చక టిడీపిలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజ నాయుడు,టిజే ప్రవీణ్ కుమార్,మందలపు వెంకటేష్ బాబు,నంగా బాబురెడ్డి,నంగా ప్రదీప్ రెడ్డి,ఈశ్వర్ నాయుడు,దేవరింటి మోహన్,డేవిడ్ సురేష్,అనంతనేని బాలాజీ,రమేష్,మెహన్,గోకుల్,ఉమాపతి,జగదీష్,టీడీపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛాట్ జిపిటి... కమ్యూనిటీ అప్‌డేట్‌ను ప్రకటించిన నథింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సంగీతం అంటే అభిరుచి కలిగిన వారి కోసం గత మూడు సంవత్సరాలకు పైగా డిజైన్, ఇంజనీరింగ్ లో స్థిరమైన మెరుగుదల విలీనమైన నథింగ్ క్యూ-1 కమ్యూనిటీ అప్ డేట్ ప్రకటించినట్లు నథింగ్ సీఈఓ, సహ-స్థాపకులు కార్ల్ పీ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇదే సమయంలో, తమ ఆడియో, స్మార్ట్ ఫోన్ ఉత్పత్తులలో పరిశ్రమలో మొదటి ఛాట్ జీపీటీ సమీకృతాలతో మొత్తం యూజర్ అనుభవాన్ని పెంచుతుందని తెలిపారు. ఉత్తమమైన సౌండ్ నాణ్యతను కోరుకునే వారి కోసం నథింగ్ ఇయర్ రూపొందించ బడిందన్నారు. కాగా నథింగ్ ఇయర్(ఏ) రోజూ తమకు ఆడియో సహచరిగా ఉండాలని కోరుకునే వారి కోసం రూపొందించ బడిందన్నారు. ఛాట్ జీపీటీని కొత్త నథింగ్ ఇయర్ అండ్ ఇయర్(ఏ), నథింగ్ ఓఎస్ సహా నథింగ్ ఇయర్ బడ్స్ తో మార్పు దిశగా తొలి అడుగులు వేసాం అన్నారు.



లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం ఖమ్మంకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రయాణించిన హెలికాప్టర్ ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ వున్నారు.

*ఖమ్మం ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)*

## నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి



**ఖమ్మం ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** ఖమ్మం లోక్ సభబీ బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని కర్ణాటక-తమిళనాడు బీజేపీ కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి బలపర్చారు. ఆయన వెంట బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ ఉన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ నామినేషన్ పాత్రలను స్వీకరించారు. అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్ వేసిన వినోద్ రావు కి అభినందనలు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని సుధాకర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందనని, ఎన్డీఎ పొందే 400 పై చిలుకు సీట్లలో ఖమ్మం కూడా ఉంటుందని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి,అమలు పరిచిన సంక్షేమ పథకాలను చూసి దేశ ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉందని, మూడో సారి బీజేపీ కి ఓటు వేసి ప్రధానిగా చేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన దేశం మూడవ స్థానానికి వెళ్తుందని అన్నారు. వినోద్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న మోడీ ని మళ్లీ ప్రధానిగా గెలిపించాలని అన్నారు. తన విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయడానికి ముందు వినోద్ రావు కుటుంబ సమేతంగా పట్టణంలోని శ్రీ స్థంబాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో స్వామి వారి ఆశీస్సులతో తనని గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వంశ రాజు, మాజీ మంత్రి సుజన కృష్ణ రంగారావు తో పాటు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన.!



**వచ్చే మూడు రోజులు బయటకు రాకపోవడమే బెటర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. వేడి గాలుల వల్ల ప్రజలు అల్లల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడి భగభగలకు తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పట్టపగలు రోడ్లన్నీ నిర్మానుశ్యంగా మారిపోతున్నాయి. సగటు ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటిపోయాయి. రానున్న రెండు, మూడ్రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తుంది. అవసరముంటేనే బయటకు రావాలంటూ తెలుగు రాష్ట్ర ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు.

## ఐదవ తరగతి పరీక్షల బాధ్యత అంగన్వాడిలకు..!

**విద్యార్థుల పరీక్షలకు ఉపాధ్యాయుడే హాజరు కపోతే..?**

**అంగన్వాడికి బాధ్యత అప్పగించి స్కూల్‌కు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయుడు**



**అశ్వారావుపేట ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** అన్ని పాఠశాలల్లో విద్యాసంవత్సరం చివరి దశలో పరీక్షలు ముమ్మరంగా జరుగుతున్నాయి. సంవత్సరం పొడుగూతా చదివిన విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తేనే కదా పైతరగతులకు వెళ్ళేది. పరీక్షలకు ఒక్క విద్యార్థి డుమ్మ కొడితే అతడి భవిష్యత్ నాశనం అవుతుంది. కానీ ఇక్కడ ఉపాధ్యాయుడు అంగన్వాడి టీచర్ కు పరీక్షల బాధ్యత అప్పగించి బడికి డుమ్మా కొట్టాడు. ఇప్పుడు చెప్పండి ఆ పాఠశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్ ఏంటో, సరిగ్గా ఇదే జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం, తిమ్మంపేట పంచాయితీ ఆనందపురం ఐటీడీఏ పాఠశాలలో. విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు గురువారం పాఠశాలకు రాలేదు. ఉదయం 10 గంటవరకు చూసిన తల్లిదండ్రులు ఆర తీస్తే సార్ స్కూల్కి ఈ రోజు రావడంలేదని అక్కడే ఉన్న అంగన్వాడీని పరీక్షలు నిర్వహించాలని కోరాడని. దీనికి ఆ అంగన్వాడి నిరాకరించింది. విషయం విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. అధికారులు వచ్చి చూడగా పాఠశాలలో ఉపాధ్యాయుడు కనిపించలేదు. కారణం తెలుసుకునేందుకు ఉపాధ్యాడికి ఉన్నతాధికారులు ఫోన్ చేసినా స్పందించలేదు. అక్కడికి వచ్చిన అధికారులే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయుడు బడికి ఏ నాడు టైంకు రాడని, వచ్చిన రోజు విద్యార్థులకు విద్యాబోధన కంటే ఫోన్ లో మాట్లాడే సమయం ఎక్కువగా ఉంటుందని తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు.

ఆనందపురం పాఠశాల ఉపాధ్యాయుడు ఈ రోజు బడికి రాలేదని విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా పిర్యాదు అందింది. పరీక్షల సమయంలో ఎవరు పరీక్షలు నిర్వహిస్తారని అడిగారు. నేను వెళ్ళి తనఖీ చేయగా పాఠశాలలో ఉపాధ్యాయుడు లేడు. నేనే దగ్గరుండి పరీక్షరాయించడం జరిగింది. ఈ విషయాన్ని ఐటీడీఏ పీఓతో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారుకు తెలిపారు.

## కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల..!




**కరీంనగర్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఫైనల్ 'వెలమ' కే మొగ్గు చూపిన ఏఐసీసీ, టీపీసీసీ నేడు ప్రకటించే అవకాశం కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బలమైన అభ్యర్థిని నిలపాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. కొద్దిరోజులుగా ఈ స్థానం నుంచి తమ అభ్యర్థిని ఫైనల్ చేసేందుకు తీవ్ర కసరత్తు చేస్తున్నది. ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు తీవ్ర పోటీ నెలకొన్నది. దీంతో ఇక్కడ అభ్యర్థిని ఫైనల్ చేయడం కాంగ్రెస్ అధిష్టానంతో పాటు సీఎం రేవంత్ రెడ్డికి తలనొప్పిగా మారింది. నిన్నటి వరకు నాన్చుకుంటు వచ్చిన కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిని ఫైనల్ చేసినట్ల తెలుస్తున్నది. ఈ స్థానం నుంచి 12 మంది దరఖాస్తు చేసుకోగా తీవ్ర పోటీ నెలకింది. అయితే అనూహ్యంగా వెలిచాల రాజేందర్ రావు ను తమ అభ్యర్థిగా ఫైనల్ చేసినట్లు తెలుస్తున్నది. దీంతో ఆయన అనుచరుల్లో సంబరాలు వెల్లువెత్తుతున్నాయి. కరీంనగర్ ఎంపీ స్థానానికి పార్టీలో పోటాపోటీ నెలకొంది. దీంతో ఈ స్థానంలో అభ్యర్థిని ఫైనల్ చేయడం అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో పలువురి పేర్లు వినిపించినా ఫైనల్ గా వెలిచాలకే మొగ్గు చూపినట్లు సమాచారం.

NIGHA TV
కలం నిఘా తెలుగు దినపత్రిక
నిఘా టివి ఛానల్
కలం నిఘా దినప్రతిక
కలం నిఘా వైబ్ సైట్
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న కలం నిఘా తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను,
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని రిపోర్టర్‌లునియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను
కలం నిఘా తెలుగు దినపత్రిక
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెబరుకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
9618480425

# ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న బీజేపీ

**మోడీ సర్కార్ ను ఓడించాలని సిపిఐ (ఎంఎల్) పిలుపు**



**మహబూబాబాద్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)** ఎన్నో పోరాటాల ఫలితంగా, మరెందరో త్యాగాల స్ఫూర్తితో నేడు కొనసాగుతున్న ప్రజా స్వామ్య ప్రక్రియను ధ్వంసం చేస్తున్న మోడీ సర్కార్ ను ఓడించాలని సిపిఐ ( ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కేంద్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ లో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల ఎన్నికల సమావేశం జరిగింది. జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్, చిర్ర సూరి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులు రద్దు చేయబడ తాయని, మధ్యయుగాల నాటి మూఢ విశ్వాసాలను పెంచే మను:ధర్మాన్ని తీసుకురానున్నారని అన్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిని చూడ నిరాకరించే అంద భక్తులను తయారు చేయడమే మోడీ లక్ష్యమని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, దర్యాప్తు సంస్థ లను నిర్వీర్యం చేసి హిందూ భక్తులతో నింపి వేశారని అన్నారు.ప్రతిపక్ష పార్టీలలో ఉన్న నాయకులను బెదిరించడానికి అవి నీతి ముద్రలు వేస్తూ, అరెస్టులు చేస్తూ జైలుకు పంపటం సర్వసాధారణంగా మారిందని అన్నారు. ఎంత అవినీతిపరులైన బిజెపిలో చేరితే నీతి మంతులుగా మారు తున్నారని వారిపై ఎలాంటి విచారణలు లేవని తెలిపారు.
రాజకీయ రంగంలో ఓటు ద్వారా బిజెపిని ఓడించ గానే సరిపోదని దాని మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ అది చెస్తున్న విషపు ప్రచారాన్ని అడ్డుకోవాలని ప్రజాస్వామ్య లౌకిక భావాలను పెంపొం దించాలని పిలుపు నిచ్చారు. విప్లవం ద్వారానే ప్రజల సకల సమస్యలు పరిష్కారం అవుతాయి తప్ప ప్రత్యామ్నాయ మార్గాలు లేవని చెప్పారు. సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, గడ్డం సదానందం మాట్లాడుతూ దేశ సహజ సంపాదను లూటీ చేసి అంబానీ,ఆదానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. వనరుల లూటీకి అడ్డుపడుతున్న ఆదివాసీలను ,నక్సలైట్లను బూటకపు ఎన్ కౌంటర్ల పేర చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్య దర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న,బిల్లకంటిసూర్యం, బోట్ల రాకేష్,బి నరసింహా రావు, మైదంపాణి, అర్షం అశోక్, కె. శివ,డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉడుగుల రాములు, అశోక్, పసునూరి రాజు, ఈక బిక్షం,కత్తుల కొమరయ్య, కె భాస్కర్ రెడ్డి, ఆవుల కట్టయ్య, సేగ్గం యాక య్య, జక్కుల యాకయ్య ఇరుగు అనిల్,ఈరెళ్ళి మల్లేష్, అలవాల నరేష్ ఫైండ్ల యాకయ్య తదితరులు ప్రసంగించారు.

## పీర్జాదిగూడలో మహావీర్ బ్యాంక్ ప్రారంభం



**మేడిపల్లి ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్దానగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహావీర్ బ్యాంక్ ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు నిర్వాహకులు మాట్లాడుతూ మహావీర్ బ్యాంక్ సేవలు 25 సంవత్సరాల క్రితం 1999లో ప్రారంభమైందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో నాలుగు శాఖలను ఏర్పాటు చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇక్కడ అన్ని రకాల సేవలు ఖాతా, బిసినెస్ ఖాతాలు, స్థిర డిపాజిట్లు, హోమ్ లోన్, బిజినెస్ లోన్, గోల్డ్ లోన్, వెహికల్ ఫైనాన్స్, ఓడి, సిసి మొదలైన అన్ని రకాల లోన్‌లతో పాటు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, బ్యాంక్ చైర్మన్ అశోక్ కొఠారి, సీనియర్ వైస్ చైర్మన్ హరినారాయణ్ వ్యాస్, వైస్ చైర్మన్ మహావీర్‌చంద్ కొఠారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేనకు దోసపాటి రాజీనామా

**అదే బాటలో మరికొందరు జన సైనికులు**



**జగ్గంపేట ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)** జగ్గంపేట నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు జనసేన పార్టీకి భారీ షాక్ తగిలింది. జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి క్రియాశీలకంగా పార్టీలో తనదైన ముద్ర వేసుకున్న జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి దోసపాటి సుబ్బారావు పార్టీ సభ్యత్వానికి,తన పదవికి రాజీనామా చేయనున్నట్లు వెల్లడించారు. కూటమిలో తనకు తగిన ప్రాధాన్యత లేకపోవడంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలిపారు. గౌరవం లేని చోట నేను ఇమడలేనని, అందుచేతనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఇదే బాటలో మరికొందరు జనసైనికులు రాజీనామాలకు సిద్ధపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. భవిష్యత్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని ఈ సందర్భంగా దోసపాటి సుబ్బారావు తెలిపారు.

## బిఆర్ఎస్ రెండవ డివిజన్ కార్యవర్గం ఎన్నిక



**మేడిపల్లి ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 2వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొని నూతన డివిజన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు పగడాల బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్ కూరెళ్ళ, కోశాధికారి పెద్ది గిరీష్ శ్రీవాత్సవ, ఉపాధ్యక్షులు దంతూరి నర్సయ్య, కానుగంటి గంగులు, మేకల రాజు, సహాయ కార్యదర్శి ఆరుట్ల నవీన్ కుమార్ రెడ్డి, సలహాదారులు బండారి మల్లేష్, విష్ణుదాస్ రాధా కిషన్ రావు, శ్రీ రామోజు శంకరా చారి, చాడా సురేందర్ రెడ్డి, దిండిగల పురుషోత్తం, అంజయ్య, యూత్ ప్రెసిడెంట్ లాకావత్ కిరణ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.ప్రసాద్ గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ధరావత్ రాజా, జాయింట్ సెక్రెటరీ కానుగంటి అశోక్ నియమితు లయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండారి రవీందర్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జోగి రెడ్డి కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**మృతదేహానికి నివాళులర్పించిన రాచకొండ సీపీ**



**ఎల్బీనగర్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
రోడ్డు ప్రమాదంలో మరణించిన సరూర్‌నగర్ మహిళా పీఎస్ కానిస్టేబుల్ పి. ధనుంజయ పీసీ-4114 మృతదేహానికి రాచకొండ సీపీ డాక్టర్ తరుణ్ జోషి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన సదరు కానిస్టేబుల్ కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ 70 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, డీసీపీ ఎల్ బి నగర్, కృష్ణయ్య, ఏసిపి ఎల్ బి నగర్, సురేఖ, ఇన్స్పెక్టర్ సరూర్‌నగర్ మహిళా పీఎస్, సిహెచ్. భద్రారెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, బ్యాచ్ మేట్స్ పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థిగా జక్కంపూడి నామినేషన్



**కోరుకొండ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
గత ఐదేళ్లుగా వివిధ పథకాలను నేరుగా ఇళ్లకే అందిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని కొనసాగించడానికి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కోరారు. ప్రత్యర్థుల మాయమాటలు, అబద్ధాలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. 2024జనరల్ ఎన్నికల్లో రాజానగరం నియోజక వర్గం నుంచి మరోసారి వైసిపి అభ్యర్థిగా రాజా శుక్రవారం రాజానగరం సాయిబాబా ఆలయంలో సతీసమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపిడివో ఆఫీసులో నామినేషన్ దాఖలు చేశారు. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ జక్కంపూడి రామమోహనరావు,జక్కంపూడి విజయలక్ష్మి కుమారుడిగా 2019ఎన్నికల్లో పోటీ చేసినపుడు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని గెలిపించినందుకు అనుగుణంగా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని గుర్తుచేశారు. ప్రజల్లో తమ కుటుంబానికి గల మంచిపేరు నిలబెట్టుకోవా లన్న ఉద్దేశ్యంతో ఇచ్చిన మాట ప్రకారం పనిచేశానని ఆయన అన్నారు. ఒక ఓటు వేస్తె ముగ్గురం పనిచేస్తామని చెప్పామని అందుకు అనుగుణంగా తాను,తన తమ్ముడు, అమ్మతో పాటు తన భార్య కూడా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని,ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని ఆయన గుర్తుచేశారు. కరోనా సమయంలో గ్రామంలో తిరుగుతూ ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా అడ్డుకున్నామని ఆయన అన్నారు. చిన్న గ్రామం మొదలుకుని నియోజక వర్గ స్థాయి వరకు ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే రాజా చెప్పారు. వివిధ శాఖలకు సంబంధించి 1773కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టామని, అమ్మరో 1377 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు 20,178మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని,సీతానగరం, కోరుకొండ మండలాల్లో పొలాలకు సాగునీరు అందించామని ఆయన చెప్పారు.ఊరికి దగ్గరగా, నివాస యోగ్యంగా ఉండే విధంగా ఇచ్చిన స్థలాలపై సర్వ హక్కులు కల్పిస్తూ ఇంటి ఇల్లాలు పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తూ,ఇంటి ఇల్లాలి గౌరవం పెంచే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి జక్కంపూడి రాజశ్రీ, జక్కంపూడి గణేష్ సతీమణి సుకీర్తి,గంధం నారాయణరావు, ఆడిటర్ సుబ్రహ్మణ్యం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ధృవపత్రాలతో... మోసం చేసిన వ్యక్తుల అరెస్టు



**మనోహరాబాద్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
హైదరాబాద్ కి చెందిన పిర్యాదు దారుడు ఎస్. సత్యనారాయణమూర్తి తాను ఖరీదు చేసిన ఓపెన్ ప్లాటుని స్ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుచారం గ్రామ శివారులో ఉన్న దుర్గ అను వ్యక్తి పేరు మీద గల ప్లాట్ ని తప్పుడు ధ్రువ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసి మోసం చేసిన వ్యక్తులలో నిందితుడు వీరపనేని మధుసూదన్ రావు (50) వెంకటేశ్వర్లు (48) వ్యక్తులను అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ కి పంపనైనది. పరారిలో ఉన్న మిగతా నిందితులను త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు.

## హిజ్రాకు బీ ఫారం అందజేత



**విశాఖపట్నం ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులకు సమాజ్ వాదీ పార్టీ నాయకులు బీ ఫారాలు అందజేశారు. ఈ మేరకు విశాఖలోని సమాజ్వాది పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సూరాడ ఎల్లాజీకి పార్టీ బి ఫారం అందజేశారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ చింతల శ్రీకాంత్**

**రామగుండం ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
రానున్న లోక్ సభ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ చింతల శ్రీకాంత్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాల, ఆర్ఎఫ్సిఎల్ సంస్థ ప్రాంగణాల్లో వేర్వేరుగా స్వీప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం, వర్గం, కులం, జాతి, భాష ప్రలోభాలకు, ఒత్తిడులకు లోను కాకుండా నిర్భీతిగా, నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. ప్రతి ఎన్నికల్లో తాము నిర్భయంగా ఓటు వేయడంతో పాటు తమ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, బంధుమిత్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా అభ్యర్థిస్తామని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఆర్ఎఫ్సిఎల్ ఉద్యోగులు, కార్మికులతో ఈ సంధర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.



## రాజానగరం కూటమి అభ్యర్థిగా బత్తుల

**వారాహి యాత్రను విజయవంతం చేయండి**



**కోరుకొండ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
నేడు కోరుకొండ స్థానిక బస్టాండ్ కు దలిలో సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్న వారాహి బస్సు యాత్ర ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని రాజానగరం జనసేన కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పిలుపునిచ్చారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచకం, అభివృద్ధి లేని పాలన, రాజధాని లేని రాష్ట్రమని నిరుద్యోగ సమస్యలతో కూడుకున్న రాష్ట్రాన్ని బాగు చేయడమే కూటమి లక్ష్యం గా ఆయన పేర్కొన్నారు. అలాగే బీఫారం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలందరికీ సేవ చేయాలనే ఉద్దేశంతో స్థానిక పరిస్థితులపై అవగాహనతో రాజానగరం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని బలరామకృష్ణ అన్నారు. జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి అయినా నాకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.
ఈ వారాహి యాత్ర సభను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని రాజానగరం జనసేన, కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పిలుపు నిచ్చారు.

## లింగన్నపేటలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట

**ముఖ్య అతిథిగా హాజరైన టెస్కాబ్ చెర్మన్ కొండూరు**



**గంభీరావుపేట ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సమిష్టి సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఆనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, విశ్వబ్రాహ్మణ సమిష్టి సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కిష్టయ్య



**గోదావరి ఖని ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పెద్దపల్లి జిల్లా పెంచికలపేట గ్రామానికి చెందిన ఇరుగురాల కిష్టయ్యను నియమిస్తూ జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులు, నియామక పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం విస్తృతస్థాయి సమావేశంలో జాతీయ కమిటీ అధ్యక్షులు ఎస్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ సూచన మేరకు, ఇరుగురాల కిష్టయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు నియామక పత్రం అందజేశారు. ఇరుగురాల కిష్టయ్య 20 సంవత్సరాలుగా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో క్రియాశీలక పదవులను అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘాలలో వివిధ హోదాలలో పనిచేశారు. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లా కో కన్వీనర్ గా కొనసాగుతున్నారు.తన నియామకానికి సహకరించిన, జాతీయ రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, కలవల రామచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, జేరిపోతుల మహేందర్, జిల్లా ఇన్చార్జి, వంతల సంపత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కరీంనగర్ కాంగ్రెస్‌లో గందరగోళం

**కరీంనగర్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గందరగోళంగా మారింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నా అభ్యర్థిని ప్రకటించడంలో అధిష్టానం ఆలస్యం చేయడంతో ఇక్కడ మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయి నామినేషన్ల ప్రక్రియ నేటితో రెండవ రోజు ముగుస్తున్నప్పటికి అభ్యర్థిని ప్రకటించకపోవడం కరీంనగర్లో ఆ పార్టీ పరిస్థితికి అద్దం పడుతోంది. అయితే నిన్న కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని మానకొండూర్, హుజూరాబాద్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి హడావిడి చేసిన స్థానిక నాయకులు ప్రజల్లో అభ్యర్థి ఎవరనేది తెలియకుండా ప్రచారం చేయడంపై విస్మయం వ్యక్తం కావడంతో గందరగోళంలో పడ్డారు.
నాయకుడు ఎవరైనా పార్టీని గెలిపించాలంటు ప్రచారం చేసినప్పటికి ప్రజలనుండి అంతపెద్ద స్పందన కానరావడం లేదు. అయితే రాష్ట్రంలో మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ కరీంనగర్లో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. అయితే కరీంనగర్ పార్లమెంటు స్థానాన్ని గెలిచే పరిస్థితి ఉన్నప్పటికి అభ్యర్థిని ఖరారు చేయడంలో అధిష్టానం వ్యవహరించే తీరు స్థానిక కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తుండగా జనంలో బిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఇప్పుడున్న పరిస్థితిలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగరడం అంత తేలిక కాదనే అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తమవుతోంది.

# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి**



**దేవరుప్పుల ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
దేవరుప్పుల అంగన్వాడి కేంద్రంలో కన్న తల్లికి తన బిడ్డ మాట్లాడే మాటలు తెలువకముందే కన్న చిన్న పిల్లలను ఈ రోజులలో అంగన్వాడి కేంద్రంలో చేరుస్తున్న తరుణం. తదనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కంటే ముందు సెంటర్ లో ఆట, పాటలు, చిలిపి చేష్టలతో టీచర్లు పిల్లల మనసు అర్థం చేసుకొని వారి అనుగుణంగా చిన్నారులు బాగుపడే విధంగా ఇప్పుడు పాఠశాలలకు ప్రమోట్ చేస్తున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. దేవరుప్పుల మండలంలోని చిన్నమదూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే, ఈసిసిఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నారులకు అంగన్‌వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. కాగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో దాగి ఉన్న భయం తొలిగిపోనుంది. అంగన్‌వాడీ సెంటర్ల నుంచి చిన్నారులు పాఠశాలలకు ప్రమోట్ అవుతున్నారని ఆయా సెంటర్లలో వారికి వీడ్కోలు కార్యక్రమాలు వినూత్నంగా నిర్వహిస్తూ అందరిని ఆకట్టుకునేల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. పిల్లలను పట్టభద్రులుగా అలకరించి సర్టిఫికెట్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలు ఆట, పాట, కథలు చెప్పి తల్లిదండ్రులను మైమరిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నసీరుద్దీన్ ఏఎన్ఎమ్ లు ఆశాలు, కారోబార్, మహిళలు, ఏడబ్ల్యుటిఎస్ భారతి ఇందిరా ఎడబ్ల్యూహెచ్ఎస్ సైదమ్మ శివమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యవర్గ సభ్యునిగా సంతోష్ రాజ్



**కరీంనగర్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా కరీంనగర్ పట్టణానికి చెందిన అల్లెంకి సంతోష్ రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శుక్రవారం నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో బిజెపి కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవికి అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సంతోష్ రాజ్ తెలిపారు. కరీంనగర్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి , ఇది జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేస్తానన్నారు.

# కాంగ్రెస్ దేశానికి చేసింది శూన్యం

**బిజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ దాఖలు**
**హాజరైన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్.**



**ఖమ్మం ఏప్రిల్ 19(నిఘా న్యూస్)**
దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ ఈ దేశానికి చేసింది శూన్యమని,నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.పేదరికం నిర్మూలిస్తామని నెహ్రూ, ఇందిర,రాజీవ్ చెబుతూ వచ్చినా ఏమీ చేయలేక పోయారని,మోడీ గత పదేళ్లలో 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చారని అన్నారు. ఖమ్మం పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ వేసిన సందర్భంగా ఖమ్మం పట్టణంలో శుక్రవారం జరిగిన భారీ రోడ్ షో లో పాల్గొని రాజ్ నాథ్ సింగ్ ప్రసంగించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు.వివిధ కళా రూపాల ప్రదర్శన నడుమ జై శ్రీరామ్, జై భారత్, జై మోడీ నినాదాలతో ఖమ్మం పట్టణం హోరెత్తింది. సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రత్యేక చాపర్లో సికింద్రాబాద్ నుంచి వచ్చిన రాజ్ నాథ్ కు వినోద్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ధర్మారావు, ప్రేమేందర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ,రంగా కిరణ్, ప్రభారి శ్రీకాంత్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాకారుల సందడి మధ్య ఎండలోనే రోడ్ షో సాగింది. జెడ్పీ సెంటర్ లో అశేష జనవాహినినుద్దేశించి రక్షణ మంత్రి ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో బీజేపీ పాత్ర ఎంతో ఉందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, అలాంటి చెడ్డ ప్రభుత్వాన్ని ఇంటికి పంపినందుకు తెలంగాణ ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. అవినీతి, కుంభకోణాల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని చెప్పారు. పదేళ్ల మోడీ పాలనలో ఒక్కరు కూడా ప్రభుత్వాన్ని వేలెత్తి చూపలేరని అన్నారు. మోడీది చెప్పింది చేసే ప్రభుత్వం అని పేర్కొన్నారు..ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పై రాజ్ నాథ్ సింగ్ ప్రశంసలు కురిపించారు. వినోద్ రావు డైనమిక్ అభ్యర్థి అని, సేవా రంగంలో ఆయన కమిట్మెంట్ తిరుగులేనిదని అభినందించారు. వినోద్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కృతజ్ఞతలు చెప్పడానికి మళ్లీ ఖమ్మం వస్తానని ఆయన మాటిచ్చారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ - ఖమ్మం అభివృద్ధి చెందాలంటే ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.

# సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
ప్రజల సంక్షేమం కోసమే తాను నిరంతరం పోరాడుతానని, ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సభా ముఖంగా వెల్లడించారు. ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి అధ్యక్షతన బషీరాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మైల్వార్, ఏక్ మై, దామర్చేడ్, నవల్గా, మంతటి, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నానని వచ్చేనెలలో జరిగే ఎంపీ ఎన్నికలలో చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తనను ఫోన్ ద్వారా గాని నేరుగా గాని సమస్యలను తన దృష్టికి తేవాలని కోరారు. తద్వారా తాను త్వరితగతినా సమస్యలను పరిష్కరించడానికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రజలకు భరోసా కల్పించారు. నావంద్గి రైల్వే స్టేషన్లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలును ఆపాలని పార్లమెంట్ సమావేశాల్లో ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని బిజెపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. కావున దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలకు అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని, అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వెల్లడించారు. బిజెపి ప్రభుత్వంలో నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేదని బిజెపి పై మండిపడ్డారు. బిజెపికి ఓటు వేసి మోసపోవద్దని ప్రజలతో కోరారు. బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆనాడు ప్రజల సమస్యలను పట్టించు కోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మళ్లీ ఏం మొఖం పెట్టుకుని ప్రజలకు ఓట్లు అడుగు తున్నారని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం అంభానికి, ఆదానికి అనేక ఆర్థిక లాభాలను చేకూరుతుందని, ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. బిజెపికి ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు సంక్షేమ పథకాలను మరిచి పోవలసి వస్తుందనే విషయాన్ని గుర్తు చేశారు. తప్పి బిజెపికి ఓటు వేయవద్దని మరోసారి ప్రజలతో కోరారు. ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్లే, తాండూరు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి అయిన రంజిత్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. బషీరాబాద్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎంపీపీ కరుణ, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి నావంద్గి రైల్వే స్టేషన్ లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు నిలపాలని ఎన్నిసార్లు విన్నవించిన బిజెపి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బషీరాబాద్ మండలంలో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఓటు అడిగే అర్హత కోల్పోయారని మండిపడ్డారు. కావున కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందనే విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజలకు విశ్వాసం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**భువనగిరి ఏప్రిల్ 19(నిఘా న్యూస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గొల్నేపెల్లికి చెందిన మాజీ సర్పంచ్ గూడూరు శివశా%శీ%త్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు, మదర్ డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి తో సుమారుగా 100 మంది కార్యకర్తలతో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయన స్థానిక స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.



## రేపు భువనగిరి ఎంపీ నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేయాలి

వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భముగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ నెల 21 న నామినేషన్ వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21 న భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి నిర్వహించనున్న నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల్ల రేవంత్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ పరిధిలోని శాసన సభ్యులు హాజరవుతున్నారని ఈ ప్రాంతం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గత శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ కంటే పార్లమెంట్ అభ్యర్థికి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, పాశం సతి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్,గరిసె రవి, పలుసం సతీష్, గంగాపురం దైవాధీనం, రాం బాబు యాదయ్య, వెంకట్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బాబాయ్ అబ్బాయి... టెక్కలి కోసం చేసిందేమిటి

**వైసిపి ఎంపి అభ్యర్థి పేరాడ, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ**



**టెక్కలి,ఏప్రిల్19 (నిఘా న్యూస్)**
టెక్కలి నియోజక వర్గంలో ఎమ్మెల్యే కింజరాపు అచ్చన్నాయుడు,ఎం.పి.కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునని వైఎస్ఆర్సీపీ ఎం.పి.అభ్యర్థి పేరాడ తిలక్,ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రశ్నించారు. శుక్రవారం మధ్యాహ్నం టెక్కలి సబ్ కలక్టర్ కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ నామినేషన్ వేశారు.అనంతరం టెక్కలిలో వేలాది మంది పార్టీ కార్యకర్తలు,అభిమానులు,ప్రజా ప్రతినిధులు మధ్య ర్యాలీ చేసి,అంబేద్కర్ జంక్షన్ వద్ద జరిగిన బహిరంగ సభలో దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్,టెక్కలి నియోజక వర్గ ఎన్నికల పరిశీలకులు కాయల వెంకట రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తహశీల్దార్, ఎం.పి.డి.ఓ.కార్యాలయాలు కట్టినంత మాత్రాన అభివృద్ధి జరగదని అన్నారు.సచివాలయాల పరిధిలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,కమ్యూనిటీ ఆసుపత్రి భవనాలు నిర్మించి ప్రజలకు పరిపాలన సౌలభ్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఆలు లేదు, సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు రాష్ట్రంలో చిత్తుగా ఓడిపోయే టిడిపి పార్టీకి బాబాయి అచ్చన్నాయుడుకు అబ్బాయి రామ్మోహన్ నాయుడు హోం మినిష్టర్ చేస్తానని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టెక్కలి నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ యాభై వేలు మెజార్టీతో గెలుస్తారని,వైఎస్ఆర్సీపీ పార్టీ వెనుకే టెక్కలి ప్రజలు ఉన్నారని అన్నారు. మూలపేటలో పోర్టు నిర్మాణం చేపట్టి శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాంది పలికారని అన్నారు.పలాసలో కిడ్నీ రీసర్చ్ ఆసుపత్రి నిర్మాణం,ఆఫ్ సోర్ రిజర్వాయర్ నిర్మాణం వంటి పనులు జిల్లా అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. రైతు భరోసా, అమ్మఒడి, విద్యా దీవెన,వసతి దీవెన,చేయూత వంటి పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి గుడి కట్టుకున్నారని అన్నారు.ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి ఆదరించి మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు.దువ్వాడ శ్రీనివాస్ నామినేషన్ సందర్భంగా వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు నెత్తిన టోపీ, మెడలో కండువాలు ధరించి టెక్కలి టౌన్ ఫ్యాన్ స్పీడును మరింత జోరు పెంచారు.


# వలిగొండ అంగన్వాడీలో... గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**వలిగొండ ఏప్రిల్ 19(నిఘా న్యూస్)**
వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం-1లో అంగన్వాడీ చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ గ్రాడ్యుయేషన్ డే కు సీడీపీవో శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని అసైన్మెంట్ యాక్టివిటీస్ ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులను అందించి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, తల్లులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ధనమ్మ, అంగన్వాడీ టీచర్ ప్రేమలత, తల్లులు రమ్య, మానస, స్వప్న, అనిత, మమత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ముగిసే నాటికి.. వంతెనల నిర్మాణాలు పూర్తవ్వాలి

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**పెబ్బేరు ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)**
వనపర్తి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల రహదారుల మధ్యన నిర్మిస్తున్న వంతెనల నిర్మాణాలను వేసవికాలం పూర్తయ్య లోపు పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఖిల్లా ఘనపురం మామిడిమాడ- సల్కలాపురం మధ్యలో రెండు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం రహదారులను అన్నింటినీ బలోపేతం చేయాలన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, వెంకట్రావు,ఖ్యామ వెంకటయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు కుటుంబానికి చెక్కు అందజేసిన చైర్మన్

**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని తారమాతిపేట గ్రామానికి చెందిన చేగూరి కొమురయ్య తండ్రి లచ్చయ్య గత నెల మార్చ్ 29న చనిపోయాడు. బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సభ్యులైన చేగూరి కొమురయ్య భార్య కవితకు శుక్రవారం సంఘం చైర్మన్ చేగూరి భరత్ కుమార్ రూ.25వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ భరత్ కుమార్ మాట్లాడుతూ చనిపోయిన రైతు కుటుంబాలకు సహకార సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తరమతిపేట వార్డు మెంబర్ చేగూరి కృష్ణ అకౌంటెంట్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల సమక్షంలో భారీగా చేరికలు



**మేడ్చల్, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశానికి చేసిన అభివృద్ధిని చూసి యువకులు, మహిళలు, భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి మల్కాజిగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని సూతరిగుడాలో స్థానిక కౌన్సిలర్ రజిత వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన దాదాపు 150 మంది నాయకులు ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.విక్రం రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు సరస్వతి, మల్లికార్జున్, హంసా రాణి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ సుతార్గూడ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ సాయి చంచల సురేష్ కృష్ణ వినోద్ నవనీత వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎంపి అభ్యర్థిగా పేరాడ నామినేషన్



**శ్రీకాకుళం, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం పార్ల మెంట్ సభ్యునిగా పేరాడ తిలక్ శ్రీకాకుళం కలెక్టరేట్ లో వైస్సార్సీపీ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేసినారు. శుక్రవారం అయనతో పాటు ఎమ్మెల్సీ నార్తు రామారావు, శ్రీకాకుళం వైస్సార్సీపీ పార్టీ తరపున పోటీ చేయనున్న శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు, నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్, ఆమదాల వలస ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్,పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి,పలాస ఎమ్మెల్యే అభ్యర్థి డా. సీదిరి అప్పలరాజు ఇచ్చాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం నేతల పాదయాత్ర



**ఉప్పల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం ఉప్పల్‌లోని శాంతినగర్ లో సునీత రెడ్డి గెలుపు కోసం పరమేశ్వర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.

## అందుబాటులో ఉంటాను ఆశీర్వదించండి

### మల్కాజ్గిరి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



**సైనిక్ పురి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజక వర్గంలోని కాప్రా డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ పాషా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్గిరిని అభివృద్ధి చేసి చూపిస్తా మీకు ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీల అభ్యర్థులు ఎక్కడో దూరంలో ఉంటారని నేను పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోనే ఉంటానని స్పష్టం చేశారు. గత 30సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుదుగు మహేందర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు, బద్రుద్దీన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ , గ్రీన్ బార్ట్, ఇంద్రయ్య ఉద్యమకారులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**అశ్వారావుపేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామానికి చెందిన భానోత్ హనుమాకు చెందిన ఎద్దు శుక్రవారం విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎర్త్ వైరు తగిలి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు మరణించడంతో కూలి పనులు చేసుకునే తాను రూ. 70వేలు నష్టపోయానని బాధితుడు బోరున విలపించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేసి నివేదిక ఉన్నతాధికారులకు పంపుతామని విద్యుత్తు శాఖ ఏఈ నర్సింహారావు తెలిపారు.

# జన జాతరను తలపించిన ఎమ్ జీ ఆర్ నామినేషన్

### పసుపు మయమైన పాతపట్నం
### నామినేషన్ కార్యక్రమానికి హాజరైన
### ఎంపి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం/పాతపట్నం, ఏప్రిల్19 (నిఘా న్యూస్):** మామిడి గోవింద రావు సత్తా చాటారు. కూటమి అభ్యర్థి ఎమ్ జీ ఆర్ నామినేషన్ కోలాహలంగా సాగింది. వేలాది మందితో పాతపట్నం నియోజక వర్గ కేంద్రం కిక్కిరిసి పోయింది.దాదాపు ఐదు కిలోమీటర్లు ట్రాఫిక్ స్తంభించిపోయింది.భారీ ర్యాలీతో పాతపట్నం పసుపు మయం అయ్యింది. జైత్రయాత్రలా సాగిన ఎంజీఆర్ నామినేషన్ ర్యాలీ. పాతపట్నం నియోజక వర్గ కేంద్రంలో టిడిపి,జనసేన,బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ జైత్రయాత్రలా సాగింది. పాతపట్నం జనంతో హోరెత్తాయి. నామినేషన్ ర్యాలీకి అడుగడుగునా మహిళలు నీరాజనాలు పట్టారు.నియోజకవర్గం నలుమూలల నుంచి వేల సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై జెండాలు కట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అభ్యర్థి మామిడి గోవిందరావుకు సంఘీభావంగా ఐదు మండలాల ముఖ్య నేతలు,సర్పంచ్ ఎంపిటిసిలు మూడు పార్టీల కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పసుపు జెండాలు, టోపీలు ధరించి తెలుగుదేశం కార్యకర్తలు,అభిమానులు కార్యక్రమానికి హాజరయ్యారు. పాతపట్నం అసెంబ్లీ నియోజక వర్గ కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు నామినేషన్ కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా సాగింది. నేతలు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు. ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మధ్యాహ్నం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. టీడీపీ-జనసేన-బీజేపీకి చెందిన ముఖ్య నేతలు గేదెల చైతన్య, డాక్టర్ శరత్,లోతుగెడ్డ తులసి వర ప్రసాద రావు, సిరిపురపు తేజేశ్వర రావు,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ నేతలు పాతపట్నం చేరుకున్నారు.నామినేషన్ పత్రాలతో కూటమి నేతలు ఆలయంలో పూజలు నిర్వహించగా,వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయం వెలుపల హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతపెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో పాతపట్నం పరిసరాలు జాతరను తలపించాయి. నామినేషన్ దాఖలు తర్వాత ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అశేష ప్రజానీకం ర్యాలీకి హాజరయ్యారని ఆనందం వ్యక్తంచేశారు. ఎంపి గా నేను,ఎమ్మెల్యే గా మామిడి గోవిందరావు భారీ మెజార్టీతో గెలుస్తామని స్పష్టం చేశారు. ఈ జన సందోహమే విజయానికి సూచిక అని అన్నారు. స్థానిక ప్రజలకే పగ్గాలు ఇచ్చే దిశగా మామిడి గోవిందరావు అడుగులు వేశారు. టిడిపి-జనసేన-బీజేపీ బలపర్చిన ఉమ్మడి అభ్యర్థి ఎమ్ జీ ఆర్ నామినేషన్ కార్యక్రమంలో నాయకులు భాగస్వాములయ్యారు. మనకోసం పనిచేసే గోవిందరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా మామిడి గోవిందరావు నామినేషన్ కార్యక్రమం వైభవంగా సాగింది. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు వేలాది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారన్నారు. కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు మాట్లాడుతూ టీడీపీ-జనసేన-బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం కోసం ఐదు కోట్లమంది ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# వైసిపి అభ్యర్థిగా కేకే రాజు నామినేషన్



ప్రజల సేవకే అంకితము : కేకే రాజు

అభివృద్ధి సంక్షేమానికి తన శక్తి మేరకు కృషి : కే కే



**విశాఖపట్నం, ఏప్రిల్19 (నిఘా న్యూస్):** తనను ఆదరించి అభిమానిస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ ప్రజల సేవకే తాను అంకితమవుతానని విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కమ్మిల కన్నరాజు (కెకె రాజు) నామినేషన్ అనంతరం మీడియాకు వివరించారు. శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు తన నామినేషన్ పత్రాలను విశాఖ అర్బన్ ఎమ్మార్వో కార్యాలయంలో సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను గత కొన్ని సంవత్సరాల నుంచి ఉత్తర నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తన శక్తి మేరకు కృషి చేసానని, దీన్ని గుర్తించిన సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనకు విశాఖ ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి ప్రోత్సహించారన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఉత్తర నియోజక వర్గ ప్రజలు తమ ఓటుతో నన్ను ఆదరిస్తే వారిని తన గుండెల్లో పెట్టుకుని వారి కష్ట సుఖాల్లో తప్పకుండా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి ప్రాంతీయ సమన్వయకర్త, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గ ప్రజలు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి జగనన్న సంక్షేమ పాలనను బలపరచాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, విఎంఆర్డిఎ చైర్మన్ సనపల చంద్ర మౌళి, పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డేటి కాశీవిశ్వనాథ్, చొక్కాకుల వెంకట రావు, బిసి సంఘాల యువజన నాయకుడు ఆల్ల శివగణేష్, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటమూరి సతీష్, జివిఎంసిలో వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకురాలు పేడాడ రమణ కుమారి, కార్పొరేటర్లు కతారి అనిల్ కుమార్ రాజు, పెద్దిరెడ్డి ఉషశ్రీ, అల్లు శంకరరావు, సారిపల్లి గోవింద్, సాడి పద్మారెడ్డి, కంపా హానోక్, రెయ్యి వెంకటరమణ, వావిలపల్లి ప్రసాద్, భర్కత్ అలీ, శశికళ, ఆళ్ల లీలావతి, కంటిపల్లి కామేశ్వరి, చల్లా రజని, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్లు పీలా ఉషా రాణి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాస్, వైసిపి బిసి కమిటీ జిల్లా సెక్రటరీ పొట్నూరు నరసింహ మూర్తి పట్నాయక్, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీలకర్ర నాగేంద్ర, భారీ సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

# మైలారం గ్రామ కమిటి అధ్యక్షులుగా జగదీశ్వర్




**సిద్దిపేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా చిన్నకోదూర్ మండల పరిధిలో లోని మైలారం గ్రామంలో శుక్రవారం చిన్నకోదూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మైలారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా కాల్వ జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా కొమ్మరాజుల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా, జక్కిరెడ్డి శ్రీనివాస్ కార్యదర్శులు, ఇరుమాళ్ళ ఎల్లయ్య బూరుగు ముత్తయ్య, యారా రాములు, జక్కిరెడ్డి ఇస్తార్ రెడ్డిని ఎన్ను కోవడంతో పాటు, నముండ్ల వినోద్, జక్కుల నాగరాజులను బూత్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన విధంగానే బూత్ లెవల్ ఏజంట్లు డోర్ టు డోర్ ప్రచారం చేస్తూ బిజెపి టిఆర్ఎస్ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కోరారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పని చేసే బాధ్యత మన అందరిపై ఉందని, కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు సభ్యులు నీలం మదుకు అధిక మెజార్టీని ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల వినయ్, ఉప అధ్యక్షుడు యారా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి యారా రాకేష్, కార్యదర్శులు బోనగిరి సంజు, తడూరి మధు యారా రాజు కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యూ ఐ గ్రామ అధ్యక్షుడు అన్నడి శ్రీచరణ్, ఉప అధ్యక్షుడు నిమ్మల అజయ్, ప్రధానకార్యదర్శి గోవిందరాం అంజి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపై దాడి చేయాలనుకోవడం బాధాకరం

**దమ్మపేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై దాడికి పాల్పడాలని అను కోవడం బాధాకరమని దమ్మపేట మండల యాదవ సంఘం నాయకులు అన్నారు. తుమ్మల నాగేశ్వరరావుపై కొంతమంది వ్యక్తులు దాడి చేయాలని ప్లాన్ చేసినట్లు వస్తున్న వార్తలపై యాదవ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో తుమ్మల ఏనాడు ఎవరిపై ఎటువంటి దాడులు చేయాలని ప్రోత్సహించడం గాని, దిగజారిన రాజకీయాల చేయడం గాని ఎప్పుడూ చేయలేదని అటువంటి వ్యక్తిపై దాడి చేయాలనుకోవడం బాధాకరమని అన్నారు. ఖండించిన వారిలో దమ్మపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు జొనుబోయిన శ్రీనివాసరావు, చక్రాల మల్లేశ్వరరావు, మారుబోయిన హరిబాబు, యర్రగొర్ల రాధాకృష్ణ,నూనె శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# ఒక్కరికైనా... ఉద్యోగం ఇప్పించలేని కిషన్ రెడ్డి

### 10 లక్షల కోట్లు తీసుకువచ్చినట్లు చెబుతున్న కిషన్ రెడ్డి
### అంబర్ పేట అభివృద్ధికి ఒక పైసా ఖర్చు చేయలేదు
### కిషన్ రెడ్డి డ్రామాలను ప్రజలు నమ్మరు
### సొంత పార్టీ కార్యకర్తలే ఆయన వ్యతిరేకిస్తున్నారు
### బిఆర్ఎస్ నాయకుడు జీవన్ గౌడ్



**బాగ్అంబర్‌పేట్, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా 10లక్షల కోట్లు తీసుకువచ్చి నట్లు చెబుతున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందులోంచి అంబర్ పేట నియోజకవర్గానికి ఒక్క పైసా ఖర్చు పెట్టలేదని బిఆర్ఎస్ నాయకుడు, ఉద్యమకారుడు జీవన్ గౌడ్ ఆరోపించారు. బాగ్ అంబర్ పేట్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన, ఒక్కసారి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి లక్షల కోట్ల నిధులు ఉన్న అంబర్ పేట నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదని పేర్కొన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా ఎన్నికైన తర్వాత ఐదేళ్లపాటు కనిపించకుండా పోయిన కిషన్ రెడ్డి లోక్ సభ ఎన్నికల సందర్భంగా స్వలాభం కోసం గత నెల రోజులుగా అంబర్ పేటలో గల్లీ, గల్లీ తిరుగుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ఐదేళ్లపాటు నియోజకవర్గ ప్రజలు, సొంత పార్టీ కార్యకర్తల యోగక్షేమలను పట్టించుకోని కిషన్ రెడ్డి, నేడు ఓట్ల కోసం వంగి వంగి దండాలు పెడుతున్నాడని ఆయన మండిపడ్డారు. కిషన్ రెడ్డి డ్రామాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, సొంత పార్టీ కార్యకర్తలే ఆయనను వ్యతిరేకిస్తున్నారని జీవన్ గౌడ్ గుర్తు చేశారు. ఓటమి భయంతోనే కిషన్ రెడ్డి జిమ్మిక్కులు ఆడుతున్నాడని పేర్కొన్నారు. దేశం కోసం, నరేంద్ర మోడీ కోసం కమలం గుర్తుకు ఓటెయ్యాలని చెబుతున్న కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి ఓడిపోతే మోడీ ప్రభుత్వానికి, దేశానికి వచ్చిన నష్టమేం లేదని ఆయన తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా అంబర్ పేట ఫ్లైఓవర్ పనులు నత్త నడకగా సాగుతూ ప్రజలు ఇబ్బంది పడుతున్న కిషన్ రెడ్డి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గానికి చెందిన ఒక నిరుద్యోగి ఉద్యోగం ఇప్పించలేని అసమర్థుడు కిషన్ రెడ్డి అని ఆయన ఆరోపించారు. అంబర్ పేట తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిందని దొంగ ఏడుపులు ఏడుస్తున్న కిషన్ రెడ్డి నియోజకవర్గానికి ఏమి ఇచ్చారని జీవన్ గౌడ్ ప్రశ్నించారు.



## పసుపు కుంకుమతో పారిశుద్ధ్య సిబ్బంది వాయనం

- స్వచ్ఛ ఆటోలకే చెత్తనివ్వాలని అవగాహన ర్యాలీ
- మండుటెండలో విద్యార్థులను తిప్పడం పట్ల సర్వత్రా నిరసన
- ఆరుబయట చెత్త వేస్తే వెయ్యి రూపాయల జరిమానా




**రామంతపూర్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఇంటింటి చెత్త సేకరణ విషయమై స్వచ్ఛ ఆటోలకి ఇంటింటి చెత్త ఇవ్వాలని శుక్రవారం రామంతపూర్ డివిజన్ వివేక్ నగర్, కామాక్షి పురం కాలనీ వాసులకు అవగాహన కల్పించుటలో భాగంగా జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బంది, యుసిడి మహిళ విభాగం ఆర్పీలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, స్కూలు విద్యార్థులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధి వీధి తిరుగుతూ మహిళలను ప్రోత్సహిస్తూ చెత్తను జిహెచ్ఎంసి ఆటో రిక్షా వారికి అందించాలని ఆరు బయట ప్రదేశాల్లో గాని నాలాల్లో గాని ట్రాన్స్ఫార్మర్ల వద్ద గాని మోరీల్లో గాని చెత్తను పడ వేయకుండా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆటో వారికి జిహెచ్ఎంసి ఎటువంటి జీతభత్యాలు నెలసరి చెల్లించవని, నెల మొత్తంగా మన ఇంటి నుండి కలెక్ట్ చేసిన చెత్తకు యూజర్ చార్జెస్ కింద డబ్బు చెల్లించవలసినదిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం సెక్షన్ హెడ్ చందన చౌహాన్, మహిళ విభాగం యుసిడి సెక్షన్ ఇన్చార్జి రమాదేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీధర్ రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్లు దస్తగిరి, మారయ్య, సిద్ధి లింగం, జంగయ్య, ఎస్ఎఫ్ఏలు బాబురావు, కిషోర్ కుమార్, విద్యాసాగర్ పారిశుద్ధ్య కార్మికులు, విద్యారణ్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చెత్తను ఆరు బయట ప్రదేశాల్లో వేసిన వారికి 1000 రూపాయలు జరిమానా విధించబడునని ప్రత్యేకంగా తెలియజేశారు.

## మంచి నీటిని పొదుపుగా వాడండి

### జైస్వాల్ గార్డెన్‌లో.. లో ప్రెషర్‌తో ఇబ్బందులు



**గోల్నాక, ఏప్రిల్ 19(నిఘా న్యూస్)** గోల్నాక డివిజన్ లోని జైస్వాల్ గార్డెన్ కాలనీలో లో మంచినీటిలో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ జలమండలి అధికారులను కోరారు. శుక్రవారం జలమండలి గోల్నాక సెక్షన్ మేనేజర్ రోహిత్ కుమార్ తో కలిసి ఆయన కాలనీలో పర్యటించారు. కాలనీ లోని డెడ్ ఎండ్ ప్రాంతంలో గల ఇండ్లలో రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా లో ప్రెషర్ తో జరుగుతుందని, దీనివలన ప్రస్తుత వేసవికాలం తాగునీరు సరిపోవడం లేదని తెలిపారు. మేనేజర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వేసవి కాలం ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి లైన్ మెన్ అమర్నాథ్, కాలనీ వాసులు ప్రవీణ్ కుమార్,లక్ష్మణ్, శ్రీనివాస్,వీణ, మంగా పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ అనురాగ్ జయంతి



**గంభీరావుపేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ప్రభుత్వ దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్, ముచ్చర్లలోని ఆరోగ్య సబ్ సెంటర్లను కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ పూజారి గౌతమి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సముద్ర లింగాపూర్ వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక దంత వైద్య శిమిరము రోగులకు అందిస్తున్న సేవలు, ఓపీ రిజిస్టర్, మందుల నిల్వలు పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, టీకాల పంపిణీ, ఆయా సెంటర్ల పరిధిలో షుగర్, బీపీ, ఎనీమియా, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, గర్భిణులకు పరీక్షలు, కాన్పుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్ రావు, ఎంఎల్ హెచ్ పీలు శివాని, వనజ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ లో గులాబీ జెండా ఎగుర వేద్దాం : కాలేరు



**గోల్నాక, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో గులాబీ జెండాను ఎగరవేయాలని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బతుకమ్మ కుంటలో గోల్నాక డివిజన్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. డివిజన్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి పద్మారావు గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించి సికింద్రాబాద్ ఎంపి సీటును కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా చేపట్టబోయే వ్యూహాలపై ఎమ్మెల్యే కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వార్థం తప్ప..

# సంక్షేమం ఎరగని మజ్లిస్ నేతలు

- కేంద్ర పథకాలను పేదలకు అందకుండా చేస్తున్న వైనం
- పేదల కష్టాలపై ఏనాడు దృష్టి సారించని మజ్లిస్
- ప్రజలు చైతన్యవంతులైతే అధికారం కోల్పోతారని భయం
- మైనారిటీలను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యం
- హైదరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మజ్లిస్ తమ జీవిత కాలంలో వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలతో దోస్తీ చేశారు తప్ప హైదరాబాదు అభివృద్ధి సంక్షేమం కోసం ఏనాడు పని చేయలేదని బిజెపి అభ్యర్థి మాధవి లత విమర్శలు. శుక్రవారం హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ దేశాన్ని ఎంతో ముందుకు తీసుకెళుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి విధానాలు హైదరాబాదు పార్లమెంటు పరిధిలోనూ జరగాలంటే బిజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదు పార్లమెంటు ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను చేర్చడమే లక్ష్యంగా పని చేస్తానని భారతీయ జనతా పార్టీ హైదరాబాదు పార్లమెంటు అభ్యర్థి కొంపెల్ల మాధవిలత ప్రకటించారు. గత పదేళ్ల పరిపాలన సమయంలో నరేంద్ర మోడి ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఉచిత రేషన్ పథకం, ఆయుష్మాన్ భవ లాంటి కార్యక్రమాలను హైదరాబాదు పార్లమెంటులో అమలు కాకుండా మజ్లిస్ పార్టీ చూస్తోందని దీనిపై పోరాటం ఉధృతం చేస్తానని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాదులోని ఆజంపురలో భారతీయ జనతా పార్టీ విడుదల చేసిన సంకల్ప పత్ర (మానిఫెస్టో) లోని పలు విశేషాలను మీడియాతో పంచుకొన్నారు. మానిఫెస్టోలోని అంశాలపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజలకు, మధ్య తరగతి ప్రజలకు భరోసా కలిగించే రీతిలో గత పదేళ్లలో బిజేపీ పని చేసిందని అదే రీతిలో భవిష్యత్తులోనూ పని చేస్తుందని వివరించారు. పేద ప్రజలకు మరో ఐదేళ్లపాటూ ఉచిత రేషన్ పథకాన్ని కొనసాగించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలానే పేదలకే కాకుండా దేశ ప్రజలకు ఆహార కొరత లేకుండా చేస్తామని భారతీయ జనతా పార్టీ మానిఫెస్టోలో పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పేద ప్రజలకే కాకుండా మధ్య తరగతి ప్రజల సంరక్షణకు ముఖ్యంగా వారికి నివాసాలు, ఆరోగ్య సంరక్షణ అందించడంపై బిజేపీ ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని మానిఫెస్టోలో చెప్పడం జరిగిందని అన్నారు. ఇక పార్లమెంటు పరిధిలో ఎక్కువగా ఉండే డ్రైవర్లు, రోజు వారి కూలి పని వారందరికీ ప్రభుత్వ పథకాలు సులువుగా అందించేందుకు, వారికి సామాజిక భద్రత అందించేందుకు వీలుగా ఈ శ్రమ్ పోర్టల్ ద్వారా కేంద్రం ప్రత్యేక పథకాన్ని తీసుకొని వస్తామని సంకల్ప్ పత్రలో పేర్కొనడానికి తద్వారా వారికి జరిగే లాభాన్ని వివరించారు. ఇక యువత ఉద్యోగాలు, ఉపాధి విషయంలో బిజేపీ తీసుకొనబోయే చర్యలు ముఖ్యంగా ఔత్సాహిక వాణిజ్య వేత్తలు, పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి తీసుకొంటున్న చర్యలు, అందుకు తగినట్లుగా దేశ వ్యాప్తంగా మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో పథకాలను సంకల్ప పత్రంలో ప్రస్తావించినట్లు చెప్పారు.

వయోవృద్ధులకు ఉచిత వైద్య పథకంతో పాటూ సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, కుల వృత్తుల వారికి ప్రోత్సాహం ఇచ్చేటట్లు ప్రవేశ పెట్టిన విశ్వకర్మ పథకాలను మాధవిలత ప్రస్తావించారు. అవినీతిపై పోరాటాన్ని కొనసాగిస్తామని పార్టీ సంకల్ప పత్రంలో విస్పష్టంగా పేర్కొన్నట్లు ఆమె గుర్తు చేశారు. చివరగా నారీ శక్తిని ప్రోత్సహించడానికి, వారికి సమాజంలో అన్ని స్థాయిలలో సముచిత ప్రాధాన్యత ఇవ్వడానికి వీలుగా పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్‌లతో పాటూ లక్ పతి దీదీ లాంటి పథకాల ద్వారా వారికి ఆర్థిక స్వావలంభన చేకూర్చడంపై కూడా పార్టీ సంకల్ప్ పత్రలో హామీ ఇవ్వడం బిజేపీకి మహిళల అబ్యున్నతిపై ఉన్న చిత్తశుద్దిని తెలియజేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను హైదరాబాదు పార్లమెంటులో అమలయ్యే చూడడం తమ మొదటి ప్రాధాన్యత అని మాధవిలత స్పష్టం చేశారు. అంతే గాకుండా ఇక్కడి యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభించే రీతిలో ప్రత్యేక మాన్యుఫాక్చరింగ్ హబ్ తో పాటూ ఐటి పార్కుల లాంటి ఇండస్ట్రీస్ హైదారాబాదు పార్లమెంటు పరిధిలో ఏర్పాటు చేయడానికి ప్రధాన మంత్రి సహకారంతో పని చేస్తానని తెలిపారు. మహిళలలో వెనుకబాటు తనాన్ని తగ్గించి వారి ఆర్థిక స్థితిగతులు మార్చడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు. ముఖ్యంగా అన్ని మతాలలో ఉన్న పేద వారికి విద్య, వైద్యం అందించడానికి వీలుగా హైదరాబాదు పార్లమెంటు పరిధిలో హాస్పిటల్స్, విద్యా సంస్థల ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వ సహకారంతో పని చేస్తానని, వాటిని ప్రధాని మోడి దృష్టికి ప్రత్యేకంగా తీసుకని వెళ్లి సాధిస్తానన్న నమ్మకాన్ని ఆమె వ్యక్తం చేశారు.

ఇంత వరకూ స్థానిక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు తమతమ ప్రయోజనాలకై రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ ప్రక్కన పెట్టుకొంటూ వచ్చారు తప్ప ఇక్కడ అభివృద్ధి కోసం లేదా ఇక్కడి ప్రజలకు వైద్య, విద్య, రవాణా సదుపాయాలను పెంచడం పై ఏరోజు దృష్టి పెట్టడం లేదని మాధవి లత విమర్శించారు. ఇందుకు ఆగిపోయిన మెట్రోనే ఉదాహరణ అంటూ భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా దేశ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి హైదరాబాదు పార్లమెంటు పరిధిలోనూ జరగాలంటే భారతీయ జనతా పార్టీకి మద్దతు పలకాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే



**కారేపల్లి, ఏప్రిల్ 19( నిఘా న్యూస్):** వైరా నియోజక వర్గం నుంచి 2018లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి చరిత్ర సృష్టించిన లావుడ్యా రాములు నాయక్. టీఆర్ఎస్ పార్టీలో చేరి వైరా నియోజక వర్గాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసినప్పటికీ అధిష్ఠానం 2024 లో ఎంఎల్ఏ టికెట్ ఇవ్వక పోయినా పార్టీకి విధేయుడు గా ఉన్నప్పటికీ పార్టీలో సరైన గుర్తింపు లేకపోవడంతో రాములు నాయక్ బిఆర్ఎస్ పార్టీకి మరియు తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

## కమిషన్లు గుంజి... గ్రూపులను ప్రోత్సహించే వ్యక్తి తాత మధు

### సమర్థవంతమైన వ్యక్తికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టాలి



**కారేపల్లి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ మనగడకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని ఉద్యమ కారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమందల నాగరాజు అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధు దళిత బంధు అమ్ముకునే వ్యక్తి అలాగే అతను పార్టీని అభివృద్ధి చేయాలని ఆలోచన లేని వ్యక్తి అన్ని నియోజకవర్గాల్లో గ్రూపులను ప్రోత్సహించే వ్యక్తి అనిబిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమందల నాగరాజు ఆరోపించారు. ఉద్యమాలు చేసి ఉన్న వ్యక్తి ఉంటే ఆయనకు పార్టీ విలువ తెలిసి ఉండేది డబ్బులకు పదవులు అమ్ముకున్న వ్యక్తి, అసలైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఉద్యమ నాయకుల పై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించిన ఘనుడు అని తాత మధు గురించి విమర్శించారు. ఇతనిని పార్టీలో ఇలాగనే జిల్లా అధ్యక్షుడిగా కొనసాగితే ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయం తాత మధు తన సొంత కోటరిని ఏర్పరచుకొని ప్రతి పథకంలో కమిషన్లను వాళ్ళ అనుచరుల ద్వారా తీసుకునే వ్యక్తి దయచేసి అధిష్టానం గమనించి ఎన్నికలకు ముందే పార్టీ జిల్లా అధ్యక్షుడిని మార్చాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమందల నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## నామినేషన్ దాఖలు చేసిన బూర నర్సయ్య

### ఈనెల 23న భారీ ర్యాలీతో మరో నామినేషన్ దాఖలు



**వలిగొండ, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు భువనగిరి బీజేపీ ఎంపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తదుపరి తన హయంలో నిర్మించబడ్డ కలెక్టరేట్ ఆఫీస్ ముందు పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ 23వ తారీఖున భారీ ర్యాలీతో మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మాజీ ముఖ్య మంత్రి దేవేందర్ ఫడ్నవీస్ ముఖ్య అతిగా అహ్వానిచడం జరిగింది. అలాగే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల కార్యకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీతో పాటు నామినేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు.

# సివిల్స్ లో నష్టపోయిన బిసి అభ్యర్థులు

### ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కట్ ఆఫ్ 68.02
### బీసీ అభ్యర్థులకు 74.75 కట్ ఆఫ్
### బీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం
### బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** 2023 సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్స్ ఫైనల్ రిజల్ట్ వెలువడిన సమయంలో దాని పరిశీలిస్తే ఈ డబ్ల్యూ ఎస్ అభ్యర్థులకు కట్ ఆఫ్ 68.02 ఉండగా అదే బీసీ అభ్యర్థులకు 74.75 కట్ ఆఫ్ కావడం వల్ల బీసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు కలుస్తున్న బీసీలకు న్యాయం జరగట్లేదని విద్యా ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మండల కమిషన్ చెప్పిన కేంద్ర ప్రభుత్వాలు అనేక అడ్డంకులు తెచ్చి ఎవరికి లేని క్రిమినల్ కేవలం బీసీలపై పెట్టి బీసీ అభ్యర్థులను కనీసం ఐఏఎస్, ఐపీఎస్ లో కూడా ముందుకు రాకుండా చేస్తున్నారు. అగ్రవర్ణ జనాభా దేశవ్యాప్తంగా 8 శాతం అయితే వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించి ఈ డబ్ల్యూ ఏస్ రిజర్వేషన్ల పేరుతో బీసీల గొంతు కోస్తున్నారు. ఎకనామికల్ ఈ వీకర్ సెక్షన్స్ అంటే అన్ని కులాల్లో ఉన్న పేద వర్గాలకు ఇవ్వాలి కానీ ఆధిపత్య కులాల్లో ఉన్నవారికి ఈ రిజర్వేషన్లు ఇవ్వడం అనేది పేద వర్గాలకు అన్యాయం చేయడమే అని బీసీ అభ్యర్థుల కన్నా కటాఫ్ మార్కులు తక్కువ వచ్చిన వారికి ఉద్యోగాల్లో వస్తున్నాయని, లోకల్ ఎమ్మార్వోను మేనేజ్ చేసుకొని వి డబ్ల్యూ సర్టిఫికెట్స్ తెచ్చుకుంటూ పేద విద్యార్థుల ఫోటోలు కొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునర్ పరిశీలించి వారి జనాభాలో పేదలుగా ఉన్న వారికి అదేవిధంగా చేయాలని దేశ వ్యాప్తంగా కులగనున్న జరిగితే మాత్రమే ఈ సమస్య తీరుతుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని వెంటనే తీర్చకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఉద్యమాన్ని నిర్మిస్తామని వారు తెలిపారు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ లేఅవుట్లు

- అసైన్డ్ భూముల్లో అక్రమ లేఅవుట్లు
- కబ్జాలకు దర్శకత్వం వహిస్తున్న మున్సిపల్ రెవెన్యూ యంత్రాంగం
- కబ్జాదారులపై ఉక్కు పాదం మోపాలి
- డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్



**వరంగల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ,చెరువు శిఖం భూములతో పాటు దళితులు, పేదలకు చెందిన అసైన్డ్ భూములపై కన్నేసిన కొందరు భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ అధికారులు ఆయా భూములను కొల్లగొట్టి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని, దళితులు పేదలను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారిపై చర్య తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం డిబిఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేటలో భూమాపియా ఆగడాలకు అంతులేకుండా పోయిందని ప్రభుత్వ అసైన్డ్ భూములలో అక్రమ వెంచర్లు చేసి ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్న విషయం కొద్ది రోజులుగా వెలుగులోకి వస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని తెలిపారు. అదేవిధంగా నగర వ్యాప్తంగా ఉన్న చెరువులను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ కబ్జాదారులు కబ్జాలు చేసి ప్లాట్లుగా విభజించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి భూ కబ్జాదారులపై ఉక్కు పాదం మోపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా నాయకులు మంద నవీన్, పోలేపాక మల్లేశం, వేల్పుగొండ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో డూప్లికేట్ దేశ భక్తులు

- నార్త్ లో బిజెపి డౌన్ ఫాల్ మొదలైంది
- రాహుల్ గాంధీ ముత్తాత మోతిలాల్ నెహ్రూ తరం నుండే దేశభక్తుల కుటుంబం




**సంగారెడ్డి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** భారత దేశంలో గ్రాఫిక్స్ లీడర్స్ ఉంది అంటే అది బిజెపి పార్టీ టి పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశా ప్రజలు ఎన్డీయే కూటమిని ఆదరిస్తున్నారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. గతంలో రాష్ట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గేమ్ పాలిటిక్స్ అడినారని నేడు రేవంత్ ఆడితే తప్పు ఏముందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచినా అప్పుడు కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలే ఉన్నాయన్నారు. బిజెపి పార్టీ 40 ఏండ్ల చరిత్ర కలిగి ఉందన్నారు. నేడు మేమే దేశ భక్తులమని డబ్బా కొట్టు కోను చున్నారని అన్నారు. అబద్ధాల మాటలు ప్రజలకు చెప్పి అధికారంలోకి వస్తున్నారని తెలిపారు. భారత దేశంలో అలైన దేశభక్తి కుటు%శీ%బం రాహుల్ గాంధీ కుటు%శీ%బమని తెలిపారు. ఏనాడు దేశ భక్తులమని చెప్పు కోలేదని అన్నారు. డూప్లికేట్ గ్రాఫిక్స్ దేశ భక్తులు బిజెపి వాళ్లని పేర్కొన్నారు. 1919, 1928 లో రాహుల్ గాంధీ ముత్తాతలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ లోకి ఎంతమంది వస్తారో పార్లమెంట్ ఎన్నికల తరువాత తెలుస్తోందని అన్నారు. కేసీఆర్ వ్యూహాన్ని తిప్పి కొట్టే ఆలోచన కాంగ్రెస్ లో ఉందని తెలిపారు. ఐదేళ్ళు ప్రజలకు ఏమి చేయాలే అనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంధన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నార్త్ లో బిజెపి డౌన్ ఫాల్ మొదలైందని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి తగ్గుతుందని ఇండియా కూటమి ప్రజలు పట్టం కట్టానున్నారని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వల్ల ఇండియా కూటమికి ఆదరణ పెరిగిందని తెలిపారు. ఎంపి ఎన్నికల్లో 15 పార్లమెంట్ సీట్లను కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు. దేశా ప్రజల సంక్షేమం కోసం ఇండియా కూటమిని గెలిపించాలని పేర్కొన్నారు.



మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేసిన వంశీచంద్ రెడ్డి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- మహబూబ్నగర్ ఏప్రిల్ 19 )నిఘా న్యూస్)

## నా భార్యతో... జడ్పిటిసి భర్త అక్రమ సంబంధం

- ప్రియురాలి భర్తను చంపడానికి ప్రయత్నించిన జెడ్పీటీసీ భర్త
- బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కుటుంబ సభ్యుల ఆందోళన
- పెబ్బేరు పోలీసులకు ఫిర్యాదు



**పెబ్బేరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ప్రియురాలి భర్తను చంపడానికి ప్రయత్నించిన పెబ్బేరు జెడ్పిటిసి భర్త పెద్దింటి వెంకటేష్, వారి తమ్ముళ్లపై పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్టు బాధితుడు మరగల రాములు వారి కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకోవడమే కాక నాతో సంసారం చేయకుండా జడ్పిటిసి భర్త అప్పటి బీఆర్ఎస్ అండదండలతో మా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశాడని, ఈ విషయంలో గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన మాపైన అక్రమ కేసులు పెట్టించాడని తెలిపారు. అంతేకాక శుక్రవారం ఉదయం నన్ను బైక్ తో గుద్ది హత్యాయత్నం చేయడానికి ప్రయత్నించాడు. దీనికి మా కుటుంబ సభ్యులు అడ్డురాగా జడ్పిటిసి భర్త పెద్దింటి వెంకటేష్ వారి తమ్ముళ్లు మా కుటుంబ సభ్యులను దూషించి వారిపై వేడి నీళ్లు చల్లి దాడి చేశారు. ఇనుపరాళ్ళతో కొట్టడం జరిగింది. నాకు బీఆర్ఎస్ నాయకుడు పెద్దింటి వెంకటేష్ తో ప్రాణాహని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నానని తెలిపారు. ఇట్టి విషయాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామని తక్షణమే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఈనెల 22వరకు... పాలీసెట్ దరఖాస్తుకు గడువు

**పెబ్బేరు, ఏప్రిల్19 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, హార్టికల్చర్, యానిమల్ హస్బెండరి, ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు పాలిసెట్ -2024 దరఖాస్తులకు ఈనెల 22వ తేదీ తుది గడువని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, పెబ్బేరు ప్రిన్సిపాల్ ఎకే.శ్రీకాంత్ తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షలు రాసిన విద్యార్థులు http://polycet.sbtet.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## హిందూపురంలో నందమూరి నామినేషన్



**హిందూపురం, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** నందమూరి బాలకృష్ణ హిందూపురంలో నామినేషన్ దాఖలు చేశారు. తన భార్య వసుంధరతో కలిసి హిందూపురం ఆర్ఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నామినేషన్‌కు భారీ సంఖ్యలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు తరలిరావడం జరిగింది. కాగా బాలయ్య ఇప్పటికే హిందూపురం నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విషయం తెలిసిందే. ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. ఇక నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చడంతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లు, కల్వర్టులను నిర్మించినట్లు పేర్కొన్నారు. అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం తొలగించినా హిందూపురంలో రోజుకి 400 మందికి భోజనాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తన కుటుంబం అంటే ఇక్కడి వారికి ఎంతో ఇష్టమని చెప్పిన ఆయన, ఆ అభిమానంతోనే తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. ఈసారి కూడా భారీ మెజారిటీతో తనను గెలిపించాలని బాలకృష్ణ హిందూపురం ఓటర్లను అభ్యర్థించారు.

## పోలవరంను సర్వనాశనం చేసిన జగన్

### తంటికొండ రోడ్ షో లో నెహ్రూ



**జగ్గంపేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అయిన పోలవరం ను సర్వనాశనం చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందని కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలం తంటికొండ గ్రామం లో శుక్రవారం సాయంత్రం జనసేన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తో కలసి టీడీపీ ప్రచార రథం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ ఎక్కడికక్కడ హారతులిస్తూ మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అవుతే రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేది అన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు నాయడు ప్రత్యేక శ్రద్ధ వహించి 72 శాతం పనులు పూర్తి చేశారన్నారు. జగన్ అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు మూడు శాతం పనులు కూడా పూర్తి చేయలేక పోయారన్నారు. పోలవరం కోసం సర్వం త్యాగం నిర్వాసితులను సమస్యలు పరిష్కరించకుండా నిండా ముంచారన్నారు. ఇటువంటి అసమర్థత ముఖ్య మంత్రిని ఇప్పటి వరకు చూడలేదన్నారు. అందుకే జగన్ ను ఇంటికి పంపిందుకు అన్ని వర్గాల వారు సిద్ధంగా ఉన్నారన్నారు. ఐదేళ్ల పాలనలో తంటికొండ రోడ్ కు తట్ట మట్టి కూడా వెయ్యలేని దుస్థితి లో వైసీపీ ఉందన్నారు. గ్రామం లో వీధి వీధికి తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com